AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 98 | శనివారం 18, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## పాత కార్డుల జోలికెళ్ళం

- 26 నుంచి కొత్త కార్డుల జారీ
- విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

## ప్రజావాణిలో 3053 దరఖాస్తులు

వివరాలు 2లో..





## స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

- సింగపూర్ యూనివర్సిటీతో ఎంఓయూ
- సిఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం

2లో

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు.








## ఆరు గ్యారెంటీలని.. అర గ్యారెంటీ అమలు

- సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడిక్కడ నిలదీయండి
- బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి
- తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి
- చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం
- హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
- షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కేటిఆర్

2

## ప్రజల దృష్టిని మళ్లించేలా రాజకీయ ఎత్తుగడలు



- కేసులపై ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న కెటిఆర్
- రైతుభరోసాపైనా రాజకీయ ధర్నాలు
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ జీవన్ రెడ్డి

2లో



5

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



## బ్రిజేష్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం


ప్రకటనలో వెల్లడించిన మాజీమంత్రి హరీష్ రావు

వార్త 4లో



4

## మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు



## దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

- జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి
- భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025' ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

వార్త 4లో

# పాత కార్డుల జోలికెళ్లం

### 26 నుంచి కొత్త కార్డుల జారీ

### విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి

### మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ



**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్దమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ? 'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం ఇస్తుంది. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయి. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వవచ్చని తెలిపారు. 'పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మవద్దు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారంతో కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి. ఇందుర్తిలో 71 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తున్నాయి. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తున్నాం. ఇందుర్తి మండల ప్రతిపాదనలు పంపాం. రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు ఇందుర్తి మండలం ఏర్పడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కాగా.. ఆరు గ్యారెంటీలను రేవంత్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసింది. ఈ మేరకు రేషన్ కార్డులపై రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కొత్త రేషన్ కార్డులను ఈ నెల26 నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపనుంది. మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం పక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# ప్రజావాణిలో 3053 దరఖాస్తులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3053 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111, విద్యుత్ శాఖ కు సంబంధించి 100, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2691 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రజల దృష్టిని మళ్లించేలా రాజకీయ ఎత్తుగడలు

### కేసులపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కెటిఆర్

### రైతుభరోసాపైనా రాజకీయ ధర్నాలు

### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ జీవన్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజల దృష్టిని మళ్లించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్ పోరాటం చేయడంతోనే కాంగ్రెస్ రైతుభరోసా ఇచ్చిందని చెప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చురకలంటించారు. అందుకే బిఆర్ఎస్ నేతలు రైతు దీక్ష చేపట్టారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడు తోందని, ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌పై విచారణ జరుగుతోందని, అయితే తనపై వచ్చిన ఆరోపణలను కేటీఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫార్ములా కేసు రేసు నుంచి దృష్టి మరల్చే ఎత్తుగడలను కేటీఆర్ చేస్తున్నారని ఆక్షేపించారు.శుక్రవారం సీఎల్పీ మీడియా పాయింట్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము దీక్ష చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలు చేస్తుందని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఈనెల 26వ తేదీ నుంచి రైతుకు ప్రోత్సహం కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి చెప్పారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో రైతు బంధు పేరుతో ఏడాదికి రూ.8వేల నుంచి రూ.10 వేలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.12 వేలు ఇస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రూ.14వేలు కూడా కాంగ్రెస్ ఇవ్వబోతోందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఎకరాకు రూ.500 బోనస్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. రేషన్ కార్డుల పక్రియ కూడా ఈనెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హౌసింగ్ స్కీంను మర్చిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళు ఇస్తుందని అన్నారు. బీఆర్ఎస్ 2023 ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ ఎత్తివేసిందన్నారు. బీజేపీ రుణమాఫీ మాట ఊసే ఎత్తలేదని చెప్పారు.

# స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

## సింగపూర్ యూనివర్సిటీతో ఎంఓయూ సిఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం







**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్



చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే ఈ కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది. కాగా.. ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వీవీఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ భేటీలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలని..అర గ్యారెంటీ అమలు

### సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడిక్కడ నిలదీయండి

### బాకీలు అడిగినట్లుగా

### కాంగ్రెస్ నేతలను అడగండి

### తులం బంగారం సహా

### హామీలపై ప్రశ్నించండి

### చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం

### హామీలను అమలు చేసేదాకా

### నిలదీస్తూనే ఉంటా

### షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా

### సభలో కెటిఆర్



**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా. గతంలో రైతుబంధుకు అడ్డుగా పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే.. నేను, మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తాం' అంటూ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే.. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా.. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని.. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. ఖచ్చితంగా జనవరి 26న రైతులకు ఇస్తానన్న రైతు భరోసాను ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. అది కూడా రూ.12 వేలు కాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలను రైతుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వానాకాలం పంటకు ఎగ్గొట్టిన రైతు బంధును కూడా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓటేయమని అడిగితే.. ముందు బాకీ తీర్చాకే ఓటు వేస్తామని గట్టిగా చెప్పాలని రైతులకు చెప్పారు. రైతులకు ఎకరానికి రూ.17500 బాకీ ఉంటే.. మహిళలకు సంవత్సరానికి రూ.30 వేల మేర రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. 37 రోజులు కాదు దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో.. భయపడేటోడు ఎవడూ లేడు అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం.. అడుగూతనే ఉంటాం. పేదల తరపున కొట్లాడుతూనే ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు వస్తారు.. చేయి గుర్తుకు ఓటేయండి అని అడుగుతారు. మీ సీఎం రైతుభరోసా కింద ఎకరానికి 17500 చొప్పున బాకీ ఉన్నాడు.. ఆ డబ్బులు చెల్లిస్తే ఓట్లు వేస్తామని చెప్పండి. బాకీ ఉన్నోన్ని అడిగినట్టు గల్లా పట్టుకుని అడగాలి.. అభయ హస్తం భస్మాసుర హస్తం అయిపోందని నిలదీయాలని ఆడబిడ్డలకు, రైతులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మహిళలకు చిలుకకు చెప్పినట్టు చెప్పిండు కేసీఆర్. కాంగ్రెసోళ్లను నమ్మకండి అని చెప్పిండు. నెలకు 2500 పడ్డాయా..? 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు అయ్యాయా.? సర్పంచ్ ఎన్నికలప్పుడు వేస్తడు.. మళ్లీ నాలుగేండ్ల వరకు కనిపించడు. కాబట్టి రైతుబీమా, రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎక్కడ అని నిలదీయండని రైతులకు, ఆడబిడ్డలకు కేటీఆర్ సూచించారు. ఈ ఏడాది కాలంలో నాలుగైదు లక్షల లగ్గాలు అయ్యాయి. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా ..? బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా..? పెళ్ళైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు.. పచ్చి అబద్దాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా.. పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడున్న ఎమ్మెల్యే గెలిచిండు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సంకలో జొచ్చిండు. అభివృద్ధి కోసం పోయాను అని అంటుండు. ఈ ఏడాదిలో ఏం అభివృద్ధి జరిగింది..? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలైందా..? ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీ ఇచ్చావా..? ఏం అభివృద్ధి అయింది.. ఉన్నది పీకింది. ఎన్నికలు వచ్చినప్పుడు చేవెళ్లలోనే కాదు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల 10 నియోజకవర్గాల్లో బుద్ధి చెబుదాం. రైతు భరోసా వేయనందుకు, వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినందుకు, రుణమాఫీ మోసం చేసినందుకు, ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకు, మా భూమి మాకే ఉండాలన్న పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టి హింసించినందుకు.. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం. చివరకు వృద్ధులను కూడా మోసం చేసిండు. ఆసరా పెన్షన్లు 4 వేలు ఇవ్వడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి నోటికి హద్దు లేదు. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటుండు. కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను నేను ఇచ్చిన అని చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడు. ఇవాళ షాబాద్‌లో జరిగిన ధర్నా మొట్టమొదటి.. మిగతా చోట్ల కూడా ధర్నా చేస్తాం. 70 లక్షల మంది రైతుల పక్షాన, 22 లక్షల మంది కౌలు రైతుల పక్షాన, భూమి లేని నిరుపేదల పక్షాన అడుగుతున్నాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకో.. అందరికీ రైతుభరోసా జమ చేయ్.. లేదంటే రేపు పంచాయతీ ఎన్నికల్లో నీ వీపు చింతపండు చేస్తారు మా ఆడబిడ్డులు, రైతులు. ఇది ఆరంభం మాత్రమే.. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతూనే ఉంటాం.. ఎన్ని కేసులు పెట్టినా.. జైళ్లకు పంపించినా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, భారాస నేతలు శ్రీనివాస్‌గౌడ నరేందర్‌రెడ పాల్గొన్నారు.



# పోలీస్ క్రీడాకరులు క్రీడా ప్రదర్శనను స్పూర్తిగా కావాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న క్రీడల్లో రాణిస్తున్న పోలీసులు ఇతర క్రీడాకారులకు పోలీస్ క్రీడాకారులు క్రీడా ప్రదర్శన స్పూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ 2025ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఈ పోలీస్ క్రీడల్లో తోలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హజరయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను నిర్వహించగా, క్రీడలు నిర్వహిస్తున్న మైదానంలో పోలీస్ కమిషనర్ క్రీడా జెండాను ఎగురవేయడంతో పాటు, అకాశంలోకి పావురాలను, బెలూల్లను ఎగురవేయడగా పోలీస్ క్రీడాకారులు తీసుకవచ్చిన క్రీడా జ్యోతిని పోలీస్ కమిషనర్‌కు అందజేసారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఎర్పాటు చేసిన ఎనిమిది వందల మీటర్ల పరుగు పోటీలతో , వాలీబాల్ క్రీడలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారుఅనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను పోలీస్ కమిషనర్ అభినందనలు తెలుపుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన మూడు జోన్లతో పాటు మొత్తం ఆరు జట్లు 12 క్రీడాంశాల్లో పోలీస్ క్రీడాకారులు పోటీ పడుతారని. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి వుంటుందని. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ప్రతిభ కనబరిచారో ముఖ్యమని. ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుధ్యం పెరగడంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్,రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, జనగామ ఏఎస్పి పండరీ చేతన్ నితిన్‌తో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్నారు.







## క్రీడాకారులకు టీ షర్టుల అందజేత



**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

శాలిగౌరారంలోని వాలీబాల్ క్రీడాకారులకు శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెం గ్రామానికి చెందిన తుంగతుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోల్దాస్ నరేష్ శుక్రవారం టీ షర్టులను అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ క్రీడాకారులు నిత్యం వ్యాయామం చేస్తూ బలవర్ధకమైన ఆహారంను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేష్,నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షులు బండారు మహేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల భరత్, మిర్యాల సాయి, నిమ్మల నితిన్,మాదగోని గోపి,క్లబ్ మెంబర్స్ నిమ్మల శంకర్, బండారు మహేష్,నిమ్మల మధు, చిత్తలూరి సాయి భార్గవ్, సుల్తాన్ మహేష్, తాందారి రాజు,బట్ట శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి...!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం, జనగామ మున్సిపాలిటీ పరిధిలోని కుర్మవాడ, బాలాజీ నగర్ లలో, అలాగే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలో, చిల్పూర్ మండలంలో జరుగుతోన్న సర్వే తీరును, వ్యవసాయ యోగ్యం కాని భూములను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సిబ్బంది నిర్వహిస్తోన్న సర్వే సరళిని పరిశీలిస్తూ, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటి సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం వృత్తి చేస్తారు? ఇల్లు ఎవరి పేరు మీద ఉంది? ఏమైనా పొలాలు ఉన్నాయా? అని వివరాలను సేకరించారు. అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తోన్న ఈ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్లక్ష్యానికి తావివ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, ఫార్మ్ లో క్రమ పద్ధతిలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసాకు సంబంధించి సాగుకు యోగ్యమైన భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, నాలా కన్వర్షన్, గుట్టలు, రాళ్ళు, రప్పలతో సేద్యానికి అనుకూలంగా లేని భూములను నిశితంగా గుర్తించాలని, ఎక్కడా కూడా అవకతవకలకు పాల్పడొద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు స్వరూప, మాధవీ లత, ఎంపిడిఓలు విజయ శ్రీ, శంకర్ నాయక్, తహసీల్దార్ లు వెంకటేశ్వర్లు, సరస్వతి, ఆర్ఐలు, ఏఈఓలు, ఎంపీఓలు, ఎంఏఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంజీర పైప్ లైన్ పనులు త్వరగా పూర్తిచేయాలి..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగులో ఉన్న మంజీర పైప్ లైన్ పనులను మంజూరు చేయాలని,హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు మంజీర రోడ్డులో చేపట్టిన సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మున్సిపల్ శాఖమంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,మంజీర పైప్ లైన్ పనులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చెప్పటడం జరుగుతుంది అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..శుక్రవారం రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ మంజీర రోడ్డు నందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ డీఈ, ఏఈ ఇతర డివిజన్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ,మౌళికవసతులు కల్పనకు పెద్దపిట వేస్తామని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా,ప్రజలకు సౌకర్యవంతమైన,మెరుగైన జీవన విధానాన్ని,సౌకర్యం కల్పించడం కోసం తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వీరేందర్ గౌడ్,జనరల్ సెక్రటరీ కృష్ణ ముదిరాజ్,కాలనీ సభ్యులు నారాయణ రావు,కృష్ణ మూర్తి,ప్రసాద్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..



## కొత్త ఈవి వాహనాన్ని పరీక్షించిన ఇలియాస్ షరీఫ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

మార్కెట్ లోకి కొత్త గా రిలీజ్ అయిన మహేంద్ర కంపెనీ కి చెందిన బి ఈ 6 ఎలక్రిక్ వాహనాన్ని మియాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఏ బ్లాక్ అధ్యక్షులు ఇలియాస్ షరీఫ్ టెస్ట్ డ్రైవ్ చేసి పరీక్షించారు. టాఫ్ ఎండ్ మాడల్, ఆటోమెటిక్ గీర్ల తో పాటు సన్ రూప్ మాడల్ తో చాలా అడ్వాన్స్ టెక్నాలజీ తో రూపొందించిన కార్ బాగుందనీ అయన తెలిపాడు. అయన తో పాటు కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు నల్లగండ్ల రమేష్ కుమార్ ఉన్నారు.

## అమెరికా నుండి స్వదేశానికి విచ్చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

### -రాయాలను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం నగరంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని పాలేరు నియోజకవర్గం సేవాదళ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఖమ్మం జిల్లా బీసీ సెల్ లో ఉపాధ్యక్షుడు బోయిన వేణు నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య చిన్న నాయక్ పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టికుండ్ల విజయ్ యువజన కాంగ్రెస్ నాయకులు సోమన బోయిన సాయి నవీన్ గట్టిగుండ్ల వెంకటేశ్వర్లు గట్టిగుండ్ల సురేందర్ పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలందించాలి

**రాజేంద్ర నగర్, అక్షిత ప్రతినిధి :**

రైతులకు మెరుగైన సేవలందించేందుకు నూతన కమిటి కృషి చేయాలనితెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే వి. ప్రకాష్ గౌడ్ లు అన్నారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార%శీ% జరిగింది. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా బండారి శంకర్ ప్రమాణ స్వీకారం చేశారు.

## ఛలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రను విజయవంతం చేయండి

### -తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణంలో అనంతరం నుండి అమరవీరుల స్తూపం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ కేవి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని మరియు గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది. 6 గ్యారంటీల పథకంలో 6 వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది. మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశల లో చెప్పడం జరుగుతుంది. 6 వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని ? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు. గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది. అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు. సోనియా గాంధీ మీద మాకు అపారమైన గౌరవం ఉంది. ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య పగడాల నరేందర్ రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ రెడ్డబోయిన వరలక్ష్మి లింగనబోయిన సతీష్ బట్టు రాజేంద్ర నాయక్ బెల్లంకొండ నాగేశ్వరావు బాలిని భాస్కర్ రెడ్డి కామని అనంతలక్ష్మి స్వరూప రెడ్డి ధనలక్ష్మి జయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి

### -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### -వెలుగుమట్ల పార్క్ బౌండరీ వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్కును సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళిక ను మంత్రి పరిశీలించి పార్క్ లో కలెక్టర్ అధికారులతో కలిసి మొత్తం పార్క్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం లోపు వెలుగు మట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఖమ్మం చరిత్ర నేపథ్యంతో ఆకర్షణీయంగా ఉండే విధంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు మంచి పేరు పెట్టాలని అన్నారు. ఖమ్మంతో పాటు కొత్తగూడెం సత్తుపల్లి ప్రాంతాలలో కూడా అర్బన్ పార్క్ ల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సహజ సిద్ధంగా అటవీ ప్రాంతాలు ఉండటం మన సంపదని జిల్లా కలెక్టర్ డిఎఫ్ఓ మంచి కార్యక్రమాలు తీసుకుంటు ముందు కెళ్తున్నారని కష్టపడి మనస్సు పెట్టే అధికారులు ఉన్నప్పుడూ వీరికి సహకరిస్తూ అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ప్రజాప్రతినిధులకు సూచించారు. వెలుగు మట్ల అర్బన్ పార్కుకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కొంత మంది అనాలోచితంగా తమ భూమి సెంటు గజం పోతుందని ఆందోళన చెందుతున్నారని ప్రస్తుతం ఉన్న భూమి విలువ కంటే రోడ్డు వేసిన తర్వాత 10 రెట్లు పెరుగుతుందని అన్నారు. రోడ్డు బాగుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని ఇక్కడ క్యాంటీన్ లో కూడా చిరు ధాన్యాలతో తయారు చేసిన పదార్థాలను పెట్టాలని స్వశక్తి మహిళా సంఘాలచే స్టాల్ ఏర్పాటు చేయాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ సంబంధించిన భూమి బౌండరీ ఫెన్సింగ్ చేయాలని అన్నారు. ఫెన్సింగ్ లోపల చుట్టూ రోడ్లు, చెక్ డ్యాంలో నీరు అందుబాటులో ఉండాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి పాత్రికేయులు కూడా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని గత రెండు నెలలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్బన్ పార్క్ ను సందర్శిస్తున్నారని ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం నగరానికి పది నిమిషాల దూరంలో 500 ఎకరాలలో పార్క్ ఉండటం అదృష్టమని అన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# భక్తి - వ్యాపారం!

## సంపాదకీయం...

**తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురి ప్రాణాలు పోయాయి. ఈ ఆలయానికి ఉన్న జాతీయ, అంతర్జాతీయ పేరు ప్రఖ్యాతుల వల్ల ఈ సంఘటన మరింత సంచలనమైంది. దీనికి కొద్ది రోజుల ముందు 'మా ఆలయాలను మాకే అప్పగించండి' అని విజయవాడలో శంఖారావం పూరించిన పీఠాధిపతులు, మఠాధిపతులు మాత్రం మరణించిన ఈ భక్తుల కుటుంబాల్లో ఒక్కరిని కూడా పరమార్శించిన దాఖలా లేదు.**



### వైకుంఠ దర్శనం కూడా వ్యాపారమేనా?

వైకుంఠ దర్శనం కొద్దిమంది పుజారులు, అగ్రకులాల్లోని సంపన్నులు మాత్రమే చేసేదిగా వుండేది. ప్రజలకు అంతగా తెలిసేది కాదు. అయితే ప్రచార ప్రభావంతో తొలి ఏకాదశి రోజున తెల్లవారుజామునే రాష్ట్రంలో అనేక చిన్న, పెద్ద దేవాలయాల ముందు ఏడాదికేడాది భారీ క్యూలైన్లు పెరిగిపోతున్నాయి. దీనివల్ల ఆలయాలకు ఆదాయంతో పాటు, అనేక వ్యాపారాలు పెరిగాయి. ప్రాంతీయ ఆలయాల దగ్గరే ఇంతగా జనం పెరుగుతుంటే, అంతర్జాతీయంగా పేర్గాంచిన తిరుమల మాత్రం ఎందుకు వెనుకబడుతుంది. అక్కడికి భక్తుల రద్దీ భారీగా పెరిగింది. అందుకే ఒక్క రోజు జరగాల్సిన వైకుంఠ దర్శనాన్ని గత ఇరవైఐదు సంవత్సరాల క్రితం నుండి ఆ మరుసటి రోజు ద్వాదశి రోజుకు పెంచి దేశ, విదేశాల్లో ప్రచారం చేశారు. మరింతగా రద్దీ పెరగడంతో ఈ ద్వారాన్ని ఏకంగా పది రోజుల వరకు తెరచి వుంచాలని గత ప్రభుత్వ కాలంలో టిటిడి నిర్ణయించింది. అప్పటి వరకు రోజుకు పది వేల మందికి మాత్రమే వున్న దర్శన భాగ్యాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం 60 నుండి 75 వేల మందికి పెంచింది. అంటే పది రోజుల్లో ఏడు లక్షల మంది వైకుంఠ ద్వారం ద్వార దర్శనం చేసుకోవచ్చు. ఇలా ఒక్క రోజు జరగాల్సిన వైకుంఠ దర్శనం రెండు రోజులకు, ఆ తర్వాత పదిరోజులకు పెరగడం సమ్మతమా, అసమ్మతమా అని వేదవేదాంగ పండితులు టీవీల్లో చర్చోప చర్చలు చేశారు, చేస్తున్నారు. జనం మాత్రం పెద్ద సంఖ్యలో తిరుపతికి వస్తున్నారు. ఒక్క వైకుంఠ దర్శనమే కాదు, పుష్కరాలకు, కుంభమేళాలకు, అయ్యప్ప, భవానీ, వెంకటేశ్వర మాలలు, ప్రవచన సభలకు, స్వస్థత సభలకు ఇలా ఒక్కటేమిటి భక్తి కార్యాలన్నింటికీ జనం పెద్ద సంఖ్యలో వెళ్తున్నారు.ప్రపంచీకరణ విధానాలు ఒకవైపు ఉపాధి అవకాశాలు తగ్గించి, మరోవైపు ఆశలు, భ్రమలు పెంచి ప్రజలను అప్పుల ఊబిలో ముంచేశాయి. ఈ స్థితి నుండి బయట పడటానికి ప్రజలు ఒకవైపు రాజకీయ పార్టీలను, మరోవైపు మత విశ్వాసాలను ఆశ్రయిస్తున్నారు. పార్టీల హామీలను నమ్మి మోసపోవడం, కనిపించని దైవం కరుణిస్తుందేమోనని ఆశపడి మరింతగా అప్పుల్లో కూరుకుపోవడం, తొక్కిసలాటల్లో చనిపోవడం పెరిగింది. తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయి, గాయపడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి ఎదురుగానే టిటిడి ధర్మకర్తలు, అధికారులు వాదోపవాదాలు చేసుకోవడం, ఉచిత దర్శనాల టోకెన్లు అడుక్కునేవారిలాగా చూస్తున్నారని పాలక మండలి సభ్యులు వాపోవడం, కొత్తగా హైందవ ధర్మ సంరక్షణ భుజకీర్తులు ధరించిన పవన్ కల్యాణ్ క్షమాపణలు చుట్టూ తిప్పడం, ఓ పత్రికాధిపతి కొత్తపలుకులు చూసిన ఏ తెలుగువారికైనా వందల ఏళ్ళనాటి వేమన 'ఆత్మశుద్ధి లేని ఆచార మదియేల, భాండశుద్ధి లేని పాకమేల? చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?' పద్యం గుర్తుకు వస్తుంది.

### దర్శనాలు-తొక్కిసలాటలు-మరణాలు

శాస్త్ర విజ్ఞానం పెరిగేకొద్దీ ఆరాధన, విశ్వాసం తగ్గిపోవాలి. కానీ ఆచరణలో అందుకు విరుద్ధంగా జరుగుతున్నట్లు కనిపిస్తుంది. ప్రజల మనస్సుల్లో తరతరాలుగా నాటుకున్న విశ్వాసాన్ని వ్యాపార సరుకుగా మార్చి కంపెనీలు, రాజకీయాలకు వాడుకొని పాలక పార్టీలు లాభపడుతున్నాయి. ప్రత్యేక దర్శనాలు, పుష్కరాలు, మేళాలు, ఇస్తమాలు, స్వస్థత సభలకు లక్షల సంఖ్యలో జనాన్ని పోగేస్తున్నారు. అసౌకర్యాల నడుమ జరుగుతున్న తొక్కిసలాటల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటి వరకు దేశంలో జరిగిన కొన్ని ప్రధాన తొక్కిసలాటల్లో చనిపోయిన వారిలో అత్యధికులు పేదలు, శూద్రులు, దళితులు, గిరజనులు మాత్రమే. 1954 ఫిబ్రవరి 3న అలహాబాద్ కుంభమేళాలో దాదాపు 800 మంది, 1986 ఏప్రిల్ 14 హరిద్వార్‌లో 46 మంది, 1996 జులై 15న మధ్యప్రదేశ్ ఉజ్జయిని ఘటనలో 60 మంది, 1999 జనవరి 14న శబరిమలై దుర్ఘటనలో 53 మంది, 1996 సెప్టెంబరు 18న కోల్‌కతాలో 35 మంది, 2003 ఆగస్టు 27న నాసిక్ కుంభమేళాలో 29 మంది, 2005 జనవరి 25న మహారాష్ట్ర సతారాలో 300 మంది, 2008 సెప్టెంబరు 30న రాజస్థాన్‌లోని చాముండి ఆలయ దుర్ఘటనలో 249 మంది, అదే ఏడాది ఆగస్టు 3న హిమాచల్‌ప్రదేశ్‌లో నైనాదేవి ఆలయం వద్ద 162 మంది, 2010 మార్చి 4న ఉత్తరప్రదేశ్ రాంజానకీ ఆలయంలో చోటు చేసుకున్న దుర్ఘటనలో 63 మంది, 2011 జనవరి 14న శబరిమలై సంఘటనలో106 మంది మృత్యువాత పడ్డారు. 2013 అక్టోబరు 14న మధ్యప్రదేశ్‌లో దేవీ నవరాత్రుల సందర్భంగా 115 మంది, అదే ఏడాది అలహాబాద్ కుంభమేళాలో 37 మంది, 2015 జులై 14న రాజమండ్రి గోదావరి పుష్కరాల్లో 30 మంది మరణించారు. ముస్లిం, క్రైస్తవ మత కార్యక్రమాల్లో కూడా ఇలాంటి మరణాలు అనేకం జరిగాయి.

### భక్తి కూడా వ్యాపారంగా

ప్రజల్లో భక్తిభావాలు చాలా కాలంగా వున్నా, ప్రపంచీకరణ విధానాలు ప్రారంభమైన 1991 తర్వాత వాటిని వ్యాపారంగా మార్చడం పెరిగింది. 2000 తర్వాత పూర్తిగా మతపరమైన కార్యక్రమాలు మాత్రమే ప్రసారం చేసే ఛానళ్లు దేశంలోనూ, రాష్ట్రంలోనూ పెరిగాయి. దుబారుకి చెందిన వ్యాపారవేత్త కిషోర్ మెహతా దేశంలో ఇలాంటి ఛానల్‌ను మొదట ప్రారంభించాడు. ఆ తర్వాత బాబా రాందేవ్, పండిట్ రవిశంకర్‌జీ లాంటి వారు రంగ ప్రవేశం చేశారు. రాందేవ్ సంస్కార్ ఇన్‌ఫో టివి ప్రై లిమిటెడ్, ఆశా బ్రాడ్‌కాస్టింగ్ లిమిటెడ్ పేరుతో ఆస్తా టీవీ, సంస్కార్ టీవీ, అరిహంత్ టీవీ, ఆస్తా భజన టీవీ, సంత్సంగ్ టీవీ, ఆస్తా తెలుగు, కన్నడ, తమిళం ఛానళ్లు ఇలా విస్తరించాయి. ఇందులో భక్తిభావం ఎంతోకానీ ఆదాయ పుష్టి మాత్రం ఎక్కువే. ఒక నెలకు రోజుకు ఒకసారి పది సెకన్ల వ్యాపార ప్రకటనకు ఆస్తా టీవీ రూ.80 వేలు, సంస్కార్ టీవీ రూ.1,15,000 తీసుకుంటుందని ప్రముఖ జర్నలిస్టు జ్యోతేంద్ర దూబే పరిశోధించి ప్రకటించారు. సంస్కార్ టీవీ 33.4 కోట్ల టర్నోవర్‌పై 8.7 కోట్ల లాభాన్ని అంటే 26 శాతం లాభం సంపాదించింది. మన రాష్ట్రంలో భక్తి టీవీ తుమ్మల నరేంద్ర చౌదరి రచన టెలివిజన్ నెట్‌వర్క్ పేరుతో ప్రారంభించాడు. ఆ తర్వాత అనేకమంది భక్తి వ్యాపారంలో మునిగి తేలుతున్నారు. వ్యాపారానికి మతంతో పని లేదనేందుకు చక్కటి ఉదాహరణ 'జీ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్'. ఈ సంస్థ 2003లో 'జీ జాగరణ్' అనే హిందూ మత భక్తి ఛానల్‌ని, 2010లో 'జీ సలామ్' అనే ఇస్లాం భక్తి ఛానల్‌ను ప్రారంభించింది. ఎవరికి ఏం కావాలో అది చూయించడం అందరికీ మాత్రం కంపెనీల ప్రకటనలను ప్రచారం చేసి దేశీయ చిన్న, మధ్యతరహా కంపెనీలను దివాళా తీయించడం.

# బ్రిజేష్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం

### ఇది ముమ్మాటికీ నాటి కెసిఆర్ ప్రభుత్వ విజయం

### ప్రకటనలో వెల్లడించిన మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేష్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు.. ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ విజయమే అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి నుంచి సెక్షన్ 3 ప్రకారం నీళ్లు కేటాయించాలని కేసీఆర్ పట్టుబట్టారని పేర్కొన్నారు. తాజాగా ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నామని హరీష్ రావు తన ప్రకటనలో తెలిపారు. దీన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. అసలు ఏపీ పునర్విభజన చట్టం, సెక్షన్ 89 తెచ్చిందే కేంద్రంలోని కాంగ్రెస్ సర్కార్ అని గుర్తు చేశారు హరీష్ రావు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందే కాంగ్రెస్ అని విమర్శించారు. ఆ తప్పిదాన్ని సరిదిద్దేందుకు బీఆర్ఎస్‌కు పదేళ్ల కాలం పట్టిందన్నారు. కృష్ణా నదిలో న్యాయమైన వాటా దక్కే వరకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని హరీష్ రావు మరోసారి స్పష్టం చేశారు.కృష్ణా జలాల వివాదంపై బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కీలక ఉత్తర్వులిచ్చింది. కేంద్ర ప్రభుత్వం 2023లో అంతర్రాష్ట జల వివాద చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం జారీ చేసిన తదుపరి టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌పై మొదట రెండు రాష్ట్రాల వాదనలు వినాలని ట్రిబ్యునల్ నిర్ణయించింది. దీనిపై వాదనలు పూర్తయిన తరువాత ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం తుది వాదనలు వింటామని ట్రిబ్యునల్ ధర్మాసనం పేర్కొంది. తదుపరి వాదనలను ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరుగనున్నాయి. ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన నీటిలో ఎవరి వాటా ఎంత అన్నదానిపై వాదనలు విన్న తర్వాతే ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపుల అంశాన్ని ట్రిబ్యునల్ చేపట్టనుంది.

# మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు

### బిజెపి సంకల్ప్ పాత్రపై కేజ్రీవాల్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పాత్ర-1'పై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. బీజేపీ ఇచ్చిన హామీలు 'ఆమ్ ఆద్మీ పార్టీ' నుంచి కాపీ కొట్టారని, తమ పార్టీ ఎంచుకున్న మార్గానే వాళ్లు అనుసరించేటప్పుడు ఏమాత్రం విజన్ లేని బీజేపీని ఎందుకు ఎన్నుకోవాలని ఆయన ప్రశ్నించారు. బీజేపీ 'సంకల్ప పాత్ర'ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం విడుదల చేశారు. మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం, గ్యాస్ సిలెండర్లపై రూ.500 సబ్సిడీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. ఢిల్లీలో ఆప్ సర్కార్ అమలు చేస్తున్న పథకాలన్నింటినీ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. దీనిపై కేజ్రీవాల్ నిశిత విమర్శలు చేశారు. 'కేజ్రీవాల్ తరహాలోనే ఉచితాలు ఇస్తామంటూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఈరోజు ప్రకటించారు. నేను ఒకటే అడుగుతున్నాను. ఉచితాలు మంచివి కావని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంతవరకూ చెబుతూ వచ్చారు. ఇప్పుడు ఉచిత హామీలు గుప్పించడం ద్వారా గతంలో తాము చెప్పినది తప్పని, కేజ్రీవాల్ చేసింది సరైనదేనని ఒప్పుకున్నట్టు అయింది. ఉచితాలు హానికరం కాదని, దేశానికి భగవంతుని ప్రసాదమని మోదీ చెప్పాలి' అని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ పథకాలన్నింటినీ కొనసాగిస్తామని నడ్డా ఇప్పుడు చెబుతున్నారని, ఆ విషయాన్ని సంకల్ప్ పాత్రలోనూ చేర్చారని అన్నారు. ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌లను మూసేస్తామని నడ్డా చెబుతుండటంపై తాను ఈరోజు ఢిల్లీ ప్రజల వద్దకు వెళ్లి, మొహల్లా క్లినిక్‌కు కావాలా, వద్దా అని అడిగానని చెప్పారు.

# దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

### జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి

### భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025' ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**




దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టిసారిస్తోందన్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ భారతదేశ ఆటో రంగం వృద్ధికి.. మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు. భారత్ పెట్టుబడులకు స్వర్గధామమని.. మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని చూస్తున్న ప్రతీ పెట్టుబడిదారుడికి భారతదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025'ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. పెరుగుతున్న మధ్యతరగతి, వేగవంతమైన పట్టణీకరణ, సరసమైన వాహనాలు భారతదేశంలో ఆటో రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధాని మోదీ చెప్పారు. ఈవీలను ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటుచేశామన్నారు.మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం దేశంలో ఆటో పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ దశాబ్దం చివరికి ఎలక్ట్రిక్ వాహనాల(ఇ÷ఎ)అమ్మకాలు ఎనిమిది రెట్లు పెరుగుతాయని అన్నారు. 5 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8000 కోట్లకు పైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని పేర్కొన్నారు. దీంతో 16 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటుచేశామన్నారు. దిల్లీలోనే 1200 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారతదేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోయేవారని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి దాదాపు 2.5 కోట్ల కార్లు విక్రయమవుతున్నాయని తెలిపారు. దేశ రాజధానిలోని భారత మండపంలో నేడు ప్రారంభమైన 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో.. 22వ తేదీ వరకు జరగనుంది. యశోభూమి, గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్/మార్ట్ వేదికల్లో ఎక్స్‌పో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### పారదర్శకంగా గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక

### త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం

### రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర పక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి ,రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ , హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి. గౌతమ్,జిహెచ్ ఎం సీ కమీషనర్ ఇలంబర్తి, సిఎంఆర్‌వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించు కోవచ్చు వంటి అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రి సిఎస్ కి సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని, ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

## ఆట



# చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు ప్రకటనకు ముహూర్తం ఫిక్స్..! పిలుపు వచ్చేదెవరికో..?

**అక్షిత ప్రతినిధి :**

చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు ప్రకటనకు ముహూర్తం నిర్ణయించారు. ఐసీసీ ఈవెంట్‌లో పాల్గొననున్న జట్టును ముంబయిలో శనివారం ప్రకటించనున్నారు. సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కలిసి జట్టును ప్రకటిస్తారు. ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో జరుగనున్న విషయం తెలిసిందే. చాంపియన్స్ ట్రోఫీ పాక్ వేదికగా జరుగనుండగా.. టీమిండియా మ్యాచులు దుబాయి వేదికగా జరుగనున్నది. చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాక్‌కు పంపేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు ఐసీసీ పాక్‌ను ఒప్పించింది.

**ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు కూడా..**

ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు, వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరిగే మూడు మ్యాచుల వన్డే సిరీస్‌కు భారత జట్టును ప్రకటించనున్నారు. రోహిత్, అగార్కర్ ముంబయిలో విలేకరుల సమావేశం నిర్వహించి జట్టును ప్రకటిస్తారు. జట్టు ప్రకటన అనంతరం కెప్టెన్ రోహిత్, అజిత్ అగార్కర్ శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ మేరకు బీసీసీఐ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం శనివారం ముంబైలో భారత జట్టును సెలక్షన్ కమిటీ ప్రకటిస్తుందని బీసీసీఐ ప్రకటనలో పేర్కొంది. జట్టు ఎంపిక తర్వాత విలేకరుల సమావేశం ఉంటుందని చెప్పింది.

# ఎంపీ ప్రియా సరోజ్‌తో రింకు సింగ్ నిశ్చితార్థం..? వార్తలపై క్లారిటీ తుఫానీ సరోజ్..!

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ రింకు సింగ్ ఓ ఇంటివాడు కాబోతున్నాడని.. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మచిలీషహర్ ఎంపీ ప్రియా సరోజ్‌తో నిశ్చితార్థం ప్రచారం జరిగింది. ఈ విషయంలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెద్ద సంఖ్యలో నెటిజన్లు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వచ్చారు. అయితే, నిశ్చితార్థం వార్తలపై ఎంపీ ప్రియా సరోజ్ తండ్రి తుఫానీ సరోజ్ మీడియాతో మాట్లాడారు. నిశ్చితార్థం వార్తలు వట్టి పుకార్లేనని స్పష్టం చేశారు. వాటిని ఎవరూ నమ్మొద్దని.. అందులో ఏమాత్రం నిజం లేదన్నారు. టీమిండియా యువ ఆటగాడు రింకు సింగ్ గత రెండేళ్లుగా బ్యాట్‌తో రాణిస్తున్నాడు. త్వరలో ఇంగ్లాండ్‌తో జరుగనున్న టీ20 సిరీస్‌లో పాల్గొననున్నాడు. ఈ నెల 22 నుంచి ఇంగ్లాండ్‌తో సిరీస్ జరుగనున్న విషయం తెలిసిందే. ఇక ప్రియా సరోజ్ గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. బీజేపీ అభ్యర్థిపై 35వేలకుపైగా ఓట్ల తేడాతో గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. పార్లమెంట్‌కు ఎన్నికైన రెండో పిన్న వయస్కురాలిగా నిలిచింది. ఆమె వసయు 26 సంవత్సరాలు మాత్రమే. ఆమె యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ నుంచి బీఏ డిగ్రీతో పాటు నోయిడాలోని అమిటీ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్‌బీ పట్టా అందుకున్నారు. ఆమె స్వస్థలం యూపీలోని వారణాసి. ప్రియా సరోజ్ తండ్రి తుఫానీ సరోజ్ సైతం మూడుసార్లు ఎంపీగా ఎన్నిక కాగా.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


## బిజినెస్..

# రిలయన్స్ లాభం 18,540 కోట్లు..

### క్యూ3లో 7.4 శాతం పెరిగిన ప్రాఫిట్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. రిటైల్ వ్యాపారంతోపాటు టెలికం విభాగం అంచనాలకుమించి రాణించడం వల్లనే లాభాల్లో ఈ మాత్రమైన వృద్ధిని సాధించింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.18,540 కోట్లు లేదా ప్రతిషేరుకు రూ.13.70 చొప్పున ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.17,265 కోట్ల లాభం లేదా ప్రతిషేరుకు రూ.12.76తో పోలిస్తే సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.27 లక్షల కోట్ల నుంచి రూ.2.43 లక్షల కోట్లకు ఎగబాకింది. రూ.3.5 లక్షల కోట్లకు చేరుకున్న రుణాలకోసం సంస్థ అధికంగా చెల్లింపులు జరపడం వల్లనే లాభాలు భారీగా పుంజుకోలేకపోయాయని కంపెనీ పేర్కొంది. సెప్టెంబర్ త్రైమాసికం నాటికి కంపెనీకి రుణాలు రూ.3.36 లక్షల కోట్లు, ఏడాది క్రితం ఇదే త్రైమాసికం నాటికి రూ.3.11 లక్షల కోట్లుగా ఉన్నాయి.





### జియో లాభంలో 24 శాతం వృద్ధి

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో మరోసారి భారీ లాభాలను ఆర్జించింది. గత త్రైమాసికపు లాభంలో 24 శాతం వృద్ధిని సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.6,231 కోట్లుగా ఉన్న స్టాండలోన్ నికర లాభం గత త్రైమాసికానికిగాను 24.24 శాతం ఎగబాకి రూ.6,477 కోట్లకు చేరుకున్నది. కంపెనీ ఆదాయం రూ.25,368 కోట్ల నుంచి రూ.29,307 కోట్లకు ఎగబాకింది. డాటా వినిమయం ఊపందుకోవడం, సరాసరిగా డాటాపై వచ్చే ఆదాయం పెరగడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థకు 48.21 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. సరాసరి ఒక్కో కస్టమర్‌పై రూ.200 ఆదాయం సమకూరింది.

# ఈసారి జీడీపీ 6.4 శాతమే.. భారత్ వృద్ధికి ఫిక్కీ కోతలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతం గా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

### ఒడిదొడుకులు

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు, విదేశీ పెట్టుబడులు మందగించవచ్చున్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.





# అంచనాలకు మించి రాణించిన ఇన్ఫోసిస్

**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :**

దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ఐటీ సేవలకు డిమాండ్ ఊపందుకోవడం, వార్షిక విక్రయాల అంచనా మూడోసారి పెంచడం సంస్థకు కలిసొచ్చింది.అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.6806 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.6,106 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధించింది. అలాగే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.6 శాతం అధికమై రూ.41,764 కోట్లుగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయంలో 4.5-5 శాతం వరకు పెరుగుదలవుండవచ్చునని గైడెన్స్‌లో పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..ఆర్థిక సేవలతోపాటు రిటైల్, కన్స్యూమర్ ప్రొడక్ట్స్ రంగంలో మార్పులు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, దీంతో ఈ ఏడాది ఆదాయ వృద్ధిలో అంచనాను సవరించినట్లు చెప్పారు. కంపెనీ మొత్తం ఆదాయంలో బీఎఫ్ఎస్ఐ నుంచి మూడోవంతు సమకూరుతున్నదని, అత్యధికంగా సమకూరుతున్న అమెరికాలో 6.1 శాతం వృద్ధిని కనబరిచినట్లు చెప్పారు.



# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ పవార్. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిర ఇండ్లు, లబ్ధిదారుల ఎంపికకు జరుగుతున్న సర్వే ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. దీనిలో భాగంగా పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించారు. పెదవిడిలోని 252, 253, 540 సర్వే నెంబర్లలో ఉన్న మైనింగ్ లీస్ ఏరియా అలాగే విశ్వంబరా సిమెంట్ భూములను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. 252,253 లో ఉన్న రైతులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను అలాగే వ్యవసాయం చేయని భూములను కలెక్టర్ పరిశీలించారు.చౌటపల్లి లోని 875 సర్వే నెంబర్లు లావుణి పట్టా భూములను కలెక్టర్ పరిశీలించారు. సర్వేనెంబర్ 540 వ్యవసాయ, వ్యవసాయేతర భూములను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లుగా బాధ్యతగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వేనెంబర్ 252, 253, 540 సర్వే నెంబర్లలో కొంత సాగు చేయని భూమిని గుర్తించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. సాగు చేయని భూములు కూడా రైతుబంధు పొందినట్లుగా క్షేత్ర పరిశీలనలో పరిశీలించడమైనదని సర్వే పూర్తి అయిన దతుపరి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ మంగ, డిప్యూటీ ల్యాండ్ సర్వేయర్ వంశీ, ఏ డి ఏ రవికుమార్ ,ఏఈఓ రమ్య, మండల సర్వేయర్ సమీర్, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిపురం లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

– లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పరిశీలన



రామన్నపేట అక్షిత ప్రతినిధి

మండలంలోని సిరిపురం గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డు వెరిఫికేషన్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెరిఫికేషన్ ను అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) కె. గంగాధర్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. లబ్ధిదారులు పరిశీలన వేగవంతంగా, సరైన డేటాతో వెరిఫికేషన్ ను పూర్తి చేయాలనీ తగు సూచనలు చేశారు. లబ్ధిదారులు ఇండ్లు స్వయంగా పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి భూక్యా యాకూబ్ నాయక్, తహసీల్దార్ లాల్ బహుదూర్, మండల పంచాయతీ అధికారి, ఏపిఓ, తదితరులు హాజరయ్యారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని శివరామపురం, బాలు నాయక్ తండ, ఉకల్ గ్రామాలలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ తిరుమల కృష్ణమాచార్యులు, మండల యూత్ ప్రెసిడెంట్ కోతి కళ్యాణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, నరసింహారెడ్డి, చిర్ర మల్లయ్య, భూక్య సమ్మయ్య, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

# నేడు మైదుకూరులో చంద్రబాబు పర్యటన

'స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్'ను ప్రారంభించనున్న సిఎం

మైదుకూరులోనే ఎన్టీఆర్ వర్ధంతి సభ నిర్వహణ

అమరావతి, అక్షిత ప్రతినిధి

మైదుకూరులో ఏపీ సిఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. శనివారం కడప జిల్లా పర్యటనలో భాగంగా మైదుకూరులో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్'ను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో ఆయన మాట్లాడనున్నారు. ఇక ఎన్టీఆర్ వర్ధంతిని కూడా మైదుకూరులోనే సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10:30కి ఉండవల్లి నివాసం నుంచి ఉ.11:05 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి ఉ.11:50 నిమిషాలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు కడప విమానాశ్రయం నుంచి మ. 12:10 నిమిషాలకు మైదుకూరులో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాలకు కెవిఎస్సీ కళ్యాణ మండపానికి చేరుకుని ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 1:50 నిమిషాలకు ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. కేవిఎస్సీ కళ్యాణ మండపం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి వినాయక నగర్‌లోని మున్సిపల్ కార్మికుని ఇంటిని సందర్శించి చెత్త సేకరణ గురించి వివరిస్తారు. మధ్యాహ్నం 2:15 నిమిషాలకు అక్కడ నుంచి బయలుదేరి నేషనల్ గ్రీన్ కాప్స్‌తో కలిసి నడుస్తూ రాయల కూడలి ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి చేరుకుంటారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభిస్తారు. సాయంత్రం 4: 30 నిమిషాలకు హెలిపాడ్ ప్రాంగణానికి చేరుకుని 4:40 నిమిషాలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. సాయంత్రం 4: 50 నిమిషాలకు కడప ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి సాయంత్రం 5:35లకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం అమరావతిలోని నివాస గృహానికి 6 గంటల 15 నిమిషాలకు సీఎం చంద్రబాబు చేరుకుంటారు.

# కృష్ణాజలాలపై కెసిఆర్ పోరు ఫలించింది: కవిత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి

బీడుబడ్డ తెలంగాణ భూములకు కృష్ణా జలాలను మళ్లించాలని ఉద్యమ నేత కెసిఆర్ చేసిన కృషి ఫలించిందని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో వాటాపై ట్రిబ్యునల్ ఉత్తర్వులపై ఎంఎల్‌సి కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. కృష్ణా నీళ్లలో మా వాటా మాకే అని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన పోరాట ఫలాలు అందుకోవడం ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల వారీగా నీటి కేటాయింపులపై విచారణ జరపాలని గత పదేళ్లుగా కెసిఆర్ చేసిన వాదనకే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మొగ్గు చూపడం సంతోషకరమని అన్నారు. ఇది బిఆర్ఎస్ పార్టీ విజయం?తెలంగాణ ప్రజల విజయం అంటూ ట్వీట్ చేశారు.

# నిషేధిత జాబితా నుంచి 7లక్షల ఎకరాల భూముల తొలగింపు

అధ్యయనానికి కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు

ధాన్యం కొనుగోలు కోసం 700 కోట్ల రూపాయలకు గ్యారెంటీ

62 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్ల ఏర్పాటు

ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు ఎలక్ట్రిసిటీ డ్యూటీ టారిఫ్ తగ్గింపు

పోలవరం డయాఫ్రామ్ వాల్ నిర్మాణానికి ఆమోదం

అమరావతి పనులకు వేగంగా నిర్ణయాలు

విశాఖ స్టీల్‌కు ఆర్థిక ప్యాకేజీతో కేంద్రానికి కృతజ్ఞతలు

ఎపి కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు

అమరావతి, అక్షిత ప్రతినిధి







నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుకు ఎపి కేబినెట్ నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. వైకాపా హయాంలో దాదాపు 7 లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనిపై అధ్యయనం చేసి ఆయా భూములను ఏం చేయాలన్న దానిపై మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. వచ్చే కేబినెట్ భేటీలోపు భూముల అవకతవకలపై నివేదిక ఇవ్వాలని ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని సత్యసాయి, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో నిషేధిత జాబితా నుంచి భారీగా భూములు తొలగించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అలాగే కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ధాన్యం కొనుగోలు కోసం 700 కోట్ల రూపాయల రుణం తీసుకునేందుకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వ హామీ ప్రతిపాదనపై అనుమతి ఇచ్చింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగవ్యవస్థపై చర్చించనుంది. ఇక, 62 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు సంబంధించి నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు ఎలక్ట్రిసిటీ డ్యూటీ టారిఫ్ తగ్గింపు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నాగావళి నదిపై గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ పై కుడి, ఎడమ వైపు మిని హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ ఇన్ఫ్రా కార్పొరేషన్ కు కేటాయించిన 2,595 ఎకరాల బదిలీకి స్టాంపు డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ప్రభుత్వ పథకాల అమలు, పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణ పనులు, పేదలకు భూమి పంపిణీ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. తల్లికి వందనం పథకం అమలు విషయంపై చర్చించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తల్లికి వందనం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం డబ్బులు వేసిన వెంటనే.. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నదాత సుఖీభవ వేయాలని నిర్ణయించారు. ఇక పోలవరం డయాఫ్రామ్ వాల్‌ను వెంటనే ప్రారంభించాలని నిర్ణయించారు. రాధాజాని అమరావతి పనులు కూడా వెంటనే ప్రారంభమవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేబినెట్ భేటీలో చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం పేదలకు ఇచ్చేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బడ్జెట్ సమావేశాలకు ముందు కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇళ్ల స్థలాలకు పట్టణాల్లో స్థలం లేకపోతే ఇల్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇన్‌చార్జి మంత్రులు జిల్లాలో సమావేశం ఏర్పాటు చేసి స్థలాలు సేకరణపై నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అమరావతి, పోలవరం, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇవ్వడంపై కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇచ్చినా భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్ కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని కేబినెట్ భావించింది. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అనే సెంటిమెంట్ ఉందని, అందుకు అనుగుణంగా ప్లాంట్‌ను నడపాలని కేబినెట్ భావించింది. ఫ్రీ హోల్డ్‌లో ఉన్న 15 లక్షల 35 వేల ఎకరాల్లో 25 వేల ఎకరాలు రిజిస్ట్రేషన్ అయిందని మంత్రి మనోహర్ చెప్పారు. రాష్ట్రానికి కేంద్రం ఎంతో సహాయం చేస్తుందని అందువలన.. మనం కూడా కేంద్రానికి అదేవిధంగా సహాయం చేయాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. శనివారం సాయంత్రం కేంద్ర హోమంత్రి అమిత్ షా వస్తున్నారని, ఆయనతో డిన్నర్ మీట్‌లో మూడు పార్టీల నేతలు కలుస్తారని సీఎం చెప్పారు. ఇకపోతే పలు నిరణయాల్లో..గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణకు ఆమోదం దక్కింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆర్‌టీజీఎస్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. తోటపల్లి బ్యారేజీపై మినీ హైడల్ ప్రాజెక్టుల నిర్మాణాలకు ఆమోదం ఇచ్చారు. కడప జిల్లా సీకేదిన్నెలో 2,595 ఎకరాల బదిలీకి స్టాంప్ డ్యూటీ మినహాయింపుకు ఆమోదం అభించింది. అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు విద్యుత్ టారిఫ్ తగ్గింపు ప్రతిపాదనపై కేబినెట్ ఆమోదం. విద్యుత్ సుంకంలో టారిఫ్‌ల తగ్గింపును మార్చి వరకు పొడిగిస్తూ ఆమోదం ఇచ్చారు. 62 నియోజకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ఆమోదం ఇచ్చారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రారంభంలోనే పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. కేబినెట్ భేటీ అనంతరం పలు రాజకీయ అంశాలపై చంద్రబాబు చర్చించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా పథకాల అమలుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు చొప్పున ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం, రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు వెంటనే ప్రారంభమవుతాయని సీఎం వెల్లడించారు.



## నా దృష్టిలో వినోదమే సందేశం

ప్రముఖ దర్శకుడు సుకుమార్ కుమార్తె సుకృతి వేణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. నవీన్ ఏర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దీనికి సుకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'చిన్నప్పటి నుంచి సుకృతికి పాటలు పాడటం అంటే చాలా ఇష్టం. యాక్టింగ్ మీద ఎప్పుడూ ఇంట్రెస్ట్ చూపలేదు. నా ముందు గారాలు పోయే సుకృతి ఎలా యాక్ట్ చేస్తుందో అనే చిన్న సందేహం ఉండేది. కానీ ఈ సినిమాలో అద్భుతంగా నటించి మెప్పించింది. దర్శకురాలు కథ ఎంత గొప్పగా రాసుకుందో అంతే గొప్పగా సినిమా తీసింది. మనుషుల్ని మూడు గంటలు కూర్చొబెట్టి ఎంటర్‌టైన్ చేస్తే ప్రపంచంలో ఆ మూడు గంటలు క్రైమ్ తగ్గుతుందని నేను నమ్ముతాను. నా దృష్టిలో ఎంటర్‌టైన్‌మెంటే సందేశం. 'ఆర్ట్‌ని బిజినెస్‌గా చేసుకుంటేనే సినిమాల్లోకి వెళ్లు.

## నేర పరిశోధనలో 'త్రిముఖ'

'త్రిముఖ' చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నాడు యోగేష్ కల్లే. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి రాజేష్ నాయుడు, శ్రీదేవి మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. సన్నీ లియోన్ కథానాయిక. అకిరా డ్రీమ్ క్రియేషన్స్ పతాకంపై హర్ష కల్లే నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయిందని, నేర పరిశోధన నేపథ్యంలో సాగే థ్రిల్లర్ ఇదని, మార్చిలో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంతో పాటు తాను చాణక్యం, బెజవాడ బాయ్స్ అనే మరో రెండు చిత్రాల్లో నటిస్తున్నానని హీరో యోగేష్ కల్లే తెలిపారు. 'త్రిముఖ' చిత్రంలో నాజర్, ఆదిత్య శ్రీవాస్తవ్, సుమన్ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు.





## టైమ్ లూప్ కాన్సెప్ట్‌తో..

కన్నడ నటుడు ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రాక్షస'. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించారు. టైమ్ లూప్ కాన్సెప్ట్‌తో హారర్ ప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తెలుగు హక్కులను నిర్మాత ఎంవీఆర్ కృష్ణ దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ పతాకంపై ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆయన ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నారు. 'ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించారు. టైమ్ లూప్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను ఆద్యంతం థ్రిల్‌ను కలిగిస్తుంది. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తాం' అని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: నోబిన్ పాల్, దర్శకత్వం: లోహిత్ హెచ్.



## ఎ క్లీవేజ్ షోతో కుర్రాళ్లను క్లీన్‌బోల్డ్ చేస్తున్న మేఘా శుక్లా


## ఎంతో మందికి ఏఎన్నార్ స్ఫూర్తి : నాగార్జున

'రోడ్లే లేని రోజుల్లో నాన్న (ఏఎన్నార్) హైదరాబాద్‌కి వచ్చి ఇంతపెద్ద అన్నపూర్ణ స్టూడియోస్ ఎలా స్థాపించారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు. అన్నపూర్ణ స్టూడియోస్ ఎంతో మంది టెక్నిషీయన్లు, కొత్త ఆర్టిస్ట్‌లను, కొత్త డైరెక్టర్స్‌కు ఉపాధి కల్పించింది. ఎంతో మందికి ఏయన్నార్ స్ఫూర్తి' అని నాగార్జున అన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేసి 50 ఏళు అయిన సందర్భంగా నాగార్జున ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో నాగార్జున మాట్లాడుతూ, 'అన్నపూర్ణ స్టూడియోస్‌కి 50వ ఏడు మొదలైంది.



## తెలుగులో 'పట్టుదల'గా..

హీరో అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'విడాముయర్చి'. 'పట్టుదల'గా తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతోంది. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్, ప్రమోషనల్ కంటెంట్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లే క్రమంలో మేకర్స్ 'పట్టుదల' సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అజిత్ స్టైలిష్‌గా సాల్ట్ అండ్ పేపర్ లుక్‌తో నెవర్ బిఫోర్ అవతార్‌లో మెప్పించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. అలాగే తన వాళ్ల కోసం అజిత్ విలన్స్‌తో చేస్తున్న పోరాటాలు, అజిత్, త్రిష మధ్య కుదిరిన క్యూట్ కెమిస్ట్రీతో పాటు అజర్ బైజాన్‌లో చిత్రీకరించిన యాక్షన్ సీక్వెన్స్‌లు అబ్బుర పరుస్తున్నాయి. మరో వైపు అర్జున్ జైలులో ఖైదీగా, మరోవైపు స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. రెజీనా కసాండ్ర సైతం ఇప్పటి వరకు చేయనటువంటి వైవిధ్యమైన పాత్రలో అలరిస్తుందని ట్రైలర్‌లో ఆమెను చూస్తుంటేనే తెలుస్తోంది. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, నిఖిల్ నాయర్ తదితరులు ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది.



## 'బ్రహ్మ ఆనందం'లో అన్నీ అద్భుతం

'మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద' వంటి హిట్ చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షించింది స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్. ఈ ప్రొడక్షన్ నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మ ఆనందం'. బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్‌గా నటించారు. సావిత్రి, ఉమేష్ కుమార్ సమర్పకులు. నూతన దర్శకుడు ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# బ్యాంకు భద్రతా ఏర్పాట్లపై బ్యాంకు అధికారులతో సమీక్ష

## -ఖమ్మం పోలీస్ కమిషనర్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

బ్యాంక్ భద్రతా ఏర్పాట్లపై బ్యాంకు అధికారులతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమన్వయ సమీక్ష నిర్వహించారు. కర్ణాటకలోని బీదర్ నగరం శివాజీ చౌక్ లోని బ్యాంక్ నుండి ఏటీఎం కేంద్రంలో పెట్టేందుకు నగదు పెట్టె తీసుకొని బ్యాంకు బయట వున్న ఏటీఎం వ్యాన్ వద్దకు తీసుకొస్తున్న సిబ్బందిపై కాల్పులు జరిపిన ఇద్దరు దుండగులు ఏటీఎం వ్యాన్ లో ఉన్నసొమ్మును చేజిక్కించుకుని ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పారిపోయిన ఘటన నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో నగదు రవాణా సమయంలో తీసుకుంటున్న భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించారు. అన్ని బ్యాంకుల వద్ద రాత్రిపూట పోలీసు పెట్రోలింగ్ ఉండేలా చర్యలు తీసుకొవాలని స్ధానిక పోలీసులకు ఆదేశించిమని తెలిపారు. ప్రధానంగా బ్యాంకుల్లో ఏదైనా భారీ లావాదేవీలు జరిగినప్పుడు సంబంధిత శాఖకు చెందిన బ్యాంక్ మేనేజర్ అభ్యర్ధన మేరకు ఆ రోజు పోలీసు పెట్రోలింగ్ బ్యాంకుల వద్ద ఉండేలా చర్యలు తీసుకునేలా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశామని అన్నారు. బ్యాంకుకు ఏదైనా ముప్పు లేదా పోలీసుల నుండి ఏదైనా సహాయం కావాలని సంబంధిత బ్రాంచ్ మేనేజర్ అభ్యర్థించినప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా స్థానిక పోలీసులు సహాయం అందిస్తారని అన్నారు. ముఖ్యంగా భద్రతా ప్రయోజనం కోసం బ్యాంక్ పేరుతో తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్లు సూచించారు. బ్యాంకు సమీప ఇళ్లలో ఎవరు నివసిస్తున్నారో సెక్యూరిటీ చెక్ చేయాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ పాల్గొన్నారు.

# ఆన్లైన్ యాప్ లను నమ్మి ప్రజలు మోసపోవద్దు



**చేర్యాల జనవరి 17 అక్షిత ప్రతినిధి:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా, చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో శుక్రవారం చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నిరేష్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి మరియు ఆన్లైన్ యాప్స్ సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు, గొలుసు కొట్టు వ్యాపారాలను, ఆన్లైన్ యాప్ లు నమ్మి డబ్బులు పెట్టి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఫ్రూట్, ఐస్ క్రీమ్ తదితర వాటిపై ఆఫర్ల పేరుట ఆకర్షించి యాప్ నిర్వాహకులు డబ్బులు కట్టిన తర్వాత మోసాలు చేస్తారు. వీటి వలన చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆన్లైన్ వ్యాపారం చేయవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు నమ్మి మోసపోవద్దని, గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేసి వివరాలు తెలియజేసి అందులో జాయిన్ కావద్దని ప్రజలకు సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఆటోలలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకోవద్దని, రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వాహనదారు పాల్గొన్నారు.

# విద్యార్థి చదువు కోసం ప్రజాసేవ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**చేర్యాల జనవరి 17 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన జంగిటి లింగం కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున, శుక్రవారం ప్రజాసేవ ఫౌండేషన్ చైర్మన్ మా దాసు బాలకృష్ణ ఆధ్వర్యంలో పిల్లల చదువు కొరకు స్టడీ బుక్స్ కోసం ఆర్థిక సహాయంగా లింగం కుటుంబానికి 5000/- రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు .



# గెలుపు ఓటములు సహజం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో గత ఆరు రోజులుగా ఎన్వీఆర్ క్రికెట్ కప్ నియోజవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నూకల వేణన్న మిత్ర బృందం ద్వారా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్లో భాగంగా శుక్రవారం ఫైనల్లో సిబికె, ఎన్వీఆర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఇరుజట్లు పోటాపోటీగా ఆడి చివరికి సిబికె జట్టు విజేతగా నిలిచారు. ముఖ్య అతిథులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ విజేతలకు బహుమానాలు అందజేశారు. గుమ్మిత వెంకట్రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు నవీన్రెడ్డి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్లను వారి సొంత ఖర్చుతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్వీఆర్ ఫౌండేషన్ అధినేత నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ , కౌన్సిలర్లు ఎల్.రవి నాయక్, క్రికెటర్ ఎండీ.జానీపాషా, ముదిరెడ్డి నర్సిరెడ్డి , ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ డి.ధర్మానాయక్, ఇన్చార్జీలు ధీరవత్ రమేష్ నాయక్ , ఆంగోత్ చక్రినాయక్ , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, ఎన్వీఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆడోత్ అశోక్ నాయక్ , గడగోజు ఆశోకచారి, గుడిపాటి కృష్ణ , ఏం.అనిల్ కుమార్ , ధనావత్ నాగునాయక్ , దాసరి భీమేష్ , కొమ్ముకోటి , ఎస్కె.మస్తాన్ , సింగం శ్రీధర్ , నాయిని లక్ష్మణ్, ప్రశాంత్ , మహేష్ ,గని , నాని , రవి , నవీన్ , రమేష్ , రేవంత్ , మనోజ్ , శేక్ రియాజ్ , మనీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బస్తీ దవఖాన స్టాఫ్ నర్స్‌గా బాధ్యతలు స్వీకరించిన గుండు సునీత

**హుజూర్ నగర్ అక్షిత ప్రతినిధి :**

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు మగ్దుంనగర్ బస్తీ దావఖాన నందు నర్సింగ్ ఆఫీసర్ లేక పేషెంట్లు ఇబ్బంది పడుతుండటంతో పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ని రిక్వెస్ట్ చేయగా మంత్రి ఆదేశాల మేరకు గుండు సునీత ని స్టాఫ్ నర్స్ గా బస్తీ దావఖాన నందు నియమించటం జరిగినది. శుక్రవారం ఆమె నర్సింగ్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది బస్తీ దవఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అష్రఫ్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిదండ వీరారెడ్డి గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ గౌడ్ మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సైదా అటెండర్ సురేష్ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో వీరా రెడ్డి మాట్లాడుతూ మద్దూర్ నగర్ మరియు ఎర్రగట్టు ప్రజలకు వైద్యం మరింత అందుబాటులోకి వచ్చిందని ఈ యొక్క అవకాశాన్ని మగ్దుంనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డికి బస్తీ దావఖాన అభివృద్ధిలో తోడ్పాటు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.



# మంచు బ్రదర్స్ ట్వీట్ వార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

:మంచు బ్రదర్స్ మరోసారి మీడియాకెక్కారు. సోషల్ మీడియా వేదికగా ఒకరినొకరు తిట్టుకున్నారు. ముందుగా మంచు విష్ణు ఎక్స్(ట్విట్టర్)లో ఓ సినిమా డైలాగ్ ను ట్వీట్ చేశాడు. పరోక్షంగా తననే అన్నట్లు భావించిన మనోజ్.. వెంటనే ఎక్స్ లో మరో కౌంటర్ ట్వీట్ పడేశాడు. అసలు వీరిద్దరు ఎక్స్ వేదికగా ఏమని తిట్టుకున్నారో చూద్దాం..ముందుగా ట్వీట్ వార్ ను మంచు విష్ణు స్టార్ట్ చేశాడు. 'సింహం అవ్వాలని ప్రతి కుక్కకు ఉంటుంది.. కానీ వీధిలో



మొరగటానికి, అడవిలో గర్జించడానికి ఉన్న తేడా కనీసం వచ్చే జన్మలోనైనా తెలుసుకుంటావు' అని తన తండ్రి 'రౌడీ' సినిమాలోని డైలాగ్ ను ట్వీట్ చేశాడు. సోషల్ మీడియా లో ఈ ట్వీట్ మంచు మనోజ్ ను ఉద్దేశించే విష్ణు చేశాడని చర్చ జరుగుతోంది. విష్ణు ట్వీట్ చేసిన కాసేపటికే మనోజ్ మరో ట్వీట్ చేయడం సోషల్ మీడయాలో హీట్ పెంచింది. 'కన్నప్పలో రెబల్ స్టార్ కృష్ణం రాజు గారి లాగా సింహం అవ్వాలని ప్రతి ఫ్రాడ్ కుక్కకి ఉంటుంది, ఈ విషయం నువ్వు ఇదే జన్మలో తెలుసుకుంటావ్' అని మనోజ్ కౌంటర్ ట్వీట్ పోస్ట్ చేశాడు.






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
శనివారం, 18 జనవరి 2025 పేజీలు : 8



### 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి



వార్త 8లో

## పకడ్బందీగా
# రేషన్ కార్డుల సర్వే

వార్త 2లో

కొత్త రేషన్ కార్డుల జారీకే నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి మరియు నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్ అన్నారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేశారు.





## దిష్లా దంపతులను సన్మానించిన పలు సంఘాల నాయకులు

వార్త 8లో



## అభివృద్ధి పనులను ప్రారంభించిన కొమ్మూరి...

వార్త 8లో

# పేదలకు ఆసరా

### కళ్యాణలక్ష్మీ, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నిర్వహిస్తున్న మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాడుగు లపల్లి మండల పరిధిలోని పాములపాడు , పోరెడ్డి గూడెం, చిరుమర్తి, అగమోత్కూర్, గుర్రప్పగూడెం, భీమనపల్లి, కల్వల పాలెం, బొమ్మకల్, సీత్య తండా, తోపుచర్ల, ఇస్కబాయి గూడెం, గంద్రవా నిగూడెం, కుక్కడం గ్రామాలలో పర్యటించి ప్రజలను, నా యకులను కలసి గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. అన ంతరం గ్రామాలలోని సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ లబ్ధి దా రులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అభివృద్ధి పోస్టర్ ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలతో పాటు జనవరి 26 నుంచి అమలు చేస్తున్న రైతు భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు పథకాలను,ప్రతిఒక్కరికీ అందించే లక్ష్యంగా, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ , తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా పాలనలో ప్రభుత్వం నుంచి ఇస్తున్న పథకాలను, సంక్షేమ ఫలాలను...మిగతా 2లో



## మల్లన్న ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లన్న టీం సభ్యులు

వార్త 8లో

# పకడ్బందీగా రేషన్ కార్డుల సర్వే



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

కొత్త రేషన్ కార్డుల జారీకే నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి మరియు నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్ అన్నారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేశారు. సర్వే బృందం చేస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులను, జాబితాను పరిశీలించి అర్హులను మాత్రమే రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని అన్నారు. అర్హత ఉన్న పేర్లను అక్కడికక్కడే నిర్ధారించాలని ఆమె సూచించారు. రేషన్ కార్డుల సర్వే సందర్భంగా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించాలని చెప్పారు. అనంతరం ఆమె అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, గుడ్లు , ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అంగన్వాడి కేంద్రం రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేసి ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని, చిన్నపిల్లలు ఎంతమంది ఉన్నారని అడిగారు. పిల్లల బరువు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లల వివరాలను తప్పకుండా నమోదు చేయాలని, పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని అంగన్వాడీ కేంద్రం టీచర్ ,ఆయాలకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో జిల్లాకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పద్మ ,తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత నల్గొండ జిల్లాగా తీర్చిదిద్దాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మాదకా ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అమ్మేవారిని, వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చి దిద్దేందుకు గాను మిషన్ పరివర్తన కింద ఇదివరకే అవగాహన కార్యక్రమాలను, చర్యలను తీసుకుంటున్నప్పటికీ మరోసారి అన్ని పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఎవరైనా విద్యార్థులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు దృష్టికి వస్తే వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. రైతులు ఎక్కడైనా గంజాయి పండిస్తున్నట్లయితే గుర్తించి అలా గంజాయి పండించిన వారికి రైతు భరోసా వంటివి నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు .గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిఘా పెంచాలని, పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని ఎక్కడికక్కడే గంజాయిని అరికట్టాలని ఆమె సూచించారు. ఈ నెల 21 న మరోసారి అన్ని శాఖల అధికారులతో ప్రత్యేకించి జిల్లా విద్యాశాఖ అధికారి ,ఆర్సివోలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి పూర్తి కార్యాచరణతో హాజరుకావాలని ఆమె ఆదేశించారు. చిట్యాల లో న్యూ హోప్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్ డీ అడిక్షన్ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అలాంటి కేంద్రాన్ని నల్గొండ





ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని ఆమె జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ , జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా మిషన్ పరివర్తన పేరు మీద ఇప్పటివరకు అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వంటివి విక్రయించే వారిపై ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, కేసులు నమోదు చేస్తున్నామని, దాడులు నిర్వహించడంతోపాటు, అవగాహన కార్యక్రమాలను సైతం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు,

# పేదలకు ఆసరా



(మొదటి పేజీ తరువాయి)

నిరుపేదలకు , అసలైన లబ్దిదారులకు అందించాలనే లక్ష్యంతో, గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కార్యక్రమమే మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామానికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ సంక్షేమాలను ప్రజలకు నేరుగా అందించడంతో పాటు ప్రతీ గ్రామంలో రిటైర్ ఉద్యోగులు, సీనియర్ నాయకులు, చదువుకునే యువత, బిఎల్ఆర్ బ్రదర్స్, గ్రామ సమస్యలు, అభివృద్ధిపై అవగాహన ఉన్న కార్యకర్తలతో కలిపి గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా గ్రామ సమస్యలు, గ్రామ అభివృద్ధికి కావాల్సిన అవసరాలు తెలుసుకొని , ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమం పథకాలు నిరుపేదలకు అందే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా గ్రామాలలో ఐకమత్యం పెరిగే విధంగా ఉండాలనే ఉద్దేశంతో కుల మతాలకు, పార్టీలకతీతంగా ఈ గ్రామ అభృద్ధి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.కమిటీలోని సభ్యులు ఎవరైనా నిరుపేదల కోసం పనిచేయకున్నా , గ్రామ అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోకున్నా వారిని కమిటీ నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. సంక్షేమం విషయంలో ఎవ్వరూ రాజకీయ విబేధాలు చూపకుండా నిరుపేదలను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందించాలన్నారు. అన్ని కులాలు, మతాలు, అన్ని పార్టీల వారు కలసి గెలిపిస్తేనే 50 వేల మెజారిటీతో గెలిచి స్థానంలో ఉన్నానన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రానున్న 4 సంవత్సరాల పదవీ కాలంలో ప్రతీ గ్రామం, ప్రతీ కుటుంబం అభివృద్ధి చెందే విధంగా పనిచేయడమే లక్ష్యమని అన్నారు.బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈశ్వర బంధం కార్యక్రమం కూడా రానున్న మహా శివరాత్రి నుంచి ప్రారంభమవుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న మాజీ కార్పొరేటర్ తోట రామారావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 46,48వ డివిజన్ల నివాసితులు గుంజ చిన్న వెంకన్న ( గాంధీ) మరియు షేక్ నజీర్ మృతితో ఆ కుటుంబ సభ్యులకు నేను అండగా ఉన్నానంటూ డివిజన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిపిస్తూ మీ కష్టంలో ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా దహన సంస్కారాలు ఖర్చుల నిమిత్తం చిరక ఒక్కొక్క కుటుంబానికి 5000 చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో గుంజా వెంకటేష్ గుంజ కోటయ్య లింగమ్మ డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్ మైనారిటీ నాయకులు బాబా ఎండి హైమద్, ఎస్ కే సాదిక్ ఖదీర్ ఎండి అన్వర్ ఎండి జాఫర్ నవీన్ గుత్తి తదితరులు పాల్గొన్నారు.



# అధికారులతో సమీక్ష

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో ప్రజావసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్లు నిర్మాణాలు క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే క్రమంలో సంబంధిత శాఖ ఇంజనీర్లు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో రోడ్ల నిర్మాణ కు సహకరించాలని కొన్నిచోట్ల నీటి సరఫరా పాత పైపులైన్లు పరిశీలించాలని, కాల పరిమితి ఆయనచో వాటి స్థానంలో రోడ్లకు ఇరువైపులా ముందస్తుగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నేటి సరఫరా పైపులైన్లు నిర్మాణం చేపట్టాలని వాటి అంచనా నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలోని రోడ్లన్నీ టెండర్లు పూర్తయ్యాయని ఈఈ సీతారామయ్య కలెక్టర్ వివరించారు. గడేపల్లి నుండి జాన్ పాడు రోడ్, అనంతగిరి నుండి చౌడేపల్లి , దొండపాడు ఎన్ హెచ్ 9 పనులు పూర్తయ్యాయని.టెండర్లు పూర్తయిన పనులన్నీ 24 నుండి పనులు మొదలు పెడతామని తెలిపారు. కొన్నిచోట్ల ఎలక్ట్రికల్ స్తంభాలు షిఫ్టింగ్ జరుగుతుందని అది పూర్తయిన వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామని ఈఈ పేర్కొన్నారు సూర్యాపేట పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కొరకు స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ ఈఈకి ఆదేశించారు. మంజూరైన పనులు చేపట్టడంలో జాప్యం ఉండకూడదని రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని




కలెక్టర్.తెలిపారుపంచాయతీరాజ్ శాఖ చేపట్టిన సిసి రోడ్లు ట్రైన్లు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద చేపట్టిన రోడ్లన్నీ మార్చి 30 ఒకటో తేదీ కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన ఆయుష్ బిల్డింగులని ఏప్రిల్ మొదటి వారంలో పూర్తయ్యేటట్లుగా పనులు జరగాలన్నారు. మండలాల్లోని అన్ని పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం మార్చి వారంలోపూర్తిచేయాలన్నారు.ఎమ్మార్ఆర్,సి ఆర్ ఆర్ కింద చేపట్టిన పనులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూమ్ పనులు త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు .ఈ కార్యక్రమంలో పి ఆర్, ప్రకాష్ ,ఈఈ వెంకటయ్య,ఈ ఈ ఆర్ అండ ఆర్ ఎల్ బిబిసీతారామయ్య, డి ఈ పవన్, మిషన్ భగీరథ ఇంజనీర్లు అరుణ్ కుమార్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వే పైన సమీక్ష సమావేశం



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్స్, రైతు భరోసా, ఇందిరమ్మ అత్మీయ భరోసా పతకాల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వే పైన టి వినాయక కృష్ణారెడ్డి ఐఏఎస్, కమిషనర్ ఆర్ అండ్ ఆర్ మరియు సిఎడి డిపార్ట్మెంట్ వరంగల్ జిల్లా అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైలారం జలాశయంలో భూములు కోల్పోయిన పోయిన నిర్వాసితుల గూర్చి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో, రాయపర్తి తహశీల్దార్ శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ అధికారి కిషన్, శ్రీనివాస్ రెడ్డి, నాయబ్ తహశీల్దార్ రాయపర్తి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో ప్రకాష్ ఏపీఓ కుమార్,ఈ సమావేశంలో ఎం అర్ ఐ చంద్రమోహన్ సర్వేయర్ వీరస్వామి రాయపర్తి మండల పంచాయతి కార్యదర్శిలు పాల్గొన్నారు.

# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా జానకిరామ్

**– అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర కమిటీ**

**ఉమ్మడి నల్గొండ అక్షిత ప్రతినిధి**

సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలకీడు మండలం మూసిఒడ్డు సింగారం గ్రామానికి చెందిన జానకి రాములు నియమితులయ్యారు. ఈ మేరకు శు



క్రవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా జానకిరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు కి, రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# రామన్నపేటలో అన్ని రైళ్లు అగేటట్లు చర్యలు తీసుకోవాలి

**– బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేత**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట పట్టణ కేంద్రంలో నారాయణద్రి ఎక్స్ప్రెస్, ఫలక్నామ ఎక్స్ప్రెస్, కాచిగూడ టు మిర్యాలగూడ డెమో రైళ్లని ఆపకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీటిని తక్షణమే పునరుద్ధరించి అగే విధంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం నాడు బీజేపీ నాయకులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి కి తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి వెంటనే స్పందించి రైల్వే అధికారులతో మాట్లాడి రామన్నపేటలో పలు రైళ్లను ఆపేందుకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు, మరియు నకిరేకల్ ఇంచార్జ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, నార్కట్పల్లి మండల అధ్యక్షుడు శంకర్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



# గోపాల్ రెడ్డి ఉద్యమ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తాం...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ మాజీ శాసన సభ్యులు గబ్బెట గోపాల్ రెడ్డి పోరాటా స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు.శుక్రవారం రోజున గోపాల్ నగర్ చౌరస్తాలో గబ్బేట గోపాల్ రెడ్డి స్థూపం నిర్మాణం లో భాగంగా శంకుస్థాపన కార్యక్రమానికి సిపిఎం గోపాల్ నగర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జనగామ ప్రాంతం నుండి పురుడు పోసుకుందని ఆనాడు సాగిన సాయుధ పోరాటంలో గోపాల్ రెడ్డి ఖీలక భూమిక పోషించి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తు సిపిఎం ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బచ్చన్నపేట మండల ఇన్చార్జి జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్, బైరగొని బలరాం, అన్యబోయిన రాజు, తాడెం రాములు, రామగళ్ల అశోక్, బాలరాజు, బుచ్చమ్మ, హరిచరణ, రాజేశ్వరి, రవి మల్లయ్య, మమత, కవిత, లత కుమారి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయండి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి( జనవరి 17) : ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని, 25న జరిగే భారీ బహిరంగ సభకు సిపిఎం పార్టీ సభ్యులు ,సానుభూతిపరులు ,కార్మికులు ,రైతులు ,వ్యవసాయ కూలీలు , సంఘటిత, అసంఘటితరంగా కార్మికులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహాసభల జయప్రదానికి శుభసూచికగా మండలంలోని అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. కొమురవెల్లి లో జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు మహిళలు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రైతులకు ఇంతవరకు రైతు భరోసా ఇవ్వలేదని రెండు లక్షల వరకు రుణమాఫీ కాలేదని మహిళలకు ఇస్తా అన్న 2500 రూపాయలు ఇవ్వలేదని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాల ద్వారా సమసమాజ స్థాపనకై ఎర్రజెండా పోరాడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



తాడూరు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, దాసరి ప్రశాంత్, మండల నాయకులు భక్కిల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం, దాసరి చక్రపాణి, తడకపెల్లి శ్రీనివాస్, అరుట్ల రవీందర్, దాసరి బాలస్వామి, తాడూరి పరమేశ్వర్, తాడురి మహేందర్, భరత్ కుమార్, సుఖం సత్తయ్య, నిర్మల జ్యోతి, శ్రమణాచారి, నూకల శ్రీనివాస్, మల్కానికి కనకయ్య, కంకణాల చంద్రం, తదితరులు పాల్గొన్నారు

# జన్ను వంశ అభివృద్ధికి అందరి సహకారం అవసరం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రం లో ఉన్న తమ వంశస్థుల అభివృద్ధి చైతన్యానికి జన్ను వంశ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లో వరంగల్ జిల్లా పోచంమైదాన్ 22వ డివిజన్ లో నూతన డివిజన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జన్ను వంశ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ జన్ను అలెగ్జాండర్ స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను శివారాణి, అనిల్ ముఖ్యతిథులుగా పాల్గొన్నారు.జన్ను వంశ అభివృద్ధి విద్యా,ఆర్థిక,నైపుణ్యాల రాజకీయ అభివృద్ధికి ఒకరికొకరం మద్దతు ఇచ్చుకుంటూ ముందుకు సాగాలని తద్వారా వంశం అన్ని విధాల అభివృద్ధి సాదిస్తుందని ప్రభుత్వాల మద్దతు తో సంపూర్ణ అభివృద్ధికి వంశ పెద్దలు కృషి చేయాలన్నారు.రాష్ట్ర సమితి నుండి . అధ్యక్షుడు జన్ను ఇర్మియ, జన్ను ప్రభాకర్ పాస్టర్, జన్ను అనిల్, సాల్మన్ , జన్ను ప్రసన్న ,జన్ను ప్రకాశం , జన్ను రైల్వే సుధాకర్ , జన్ను నాగమల్ల ప్రభాకర్, జన్ను చిన్న సుధాకర్, జన్ను పురుషోత్తం , జన్ను ఆనంద్ జన్ను ప్రమోద్ , జన్ను రాబర్ట్ ,జన్ను వంశ సభ్యులందరూ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ సినాయి వైస్ ప్రెసిడెంట్ జన్ను ప్రశాంత్ సెక్రెటరీ జన్ను అనిల్ జనరల్ సెక్రెటరీ జన్ను ప్రకాష్ ట్రెజరర్ జన్ను అవినాష్ జాయింట్ ట్రెజరర్ జన్ను నరేష్. అడ్వైజరీ కమిటీ జన్ను భాస్కర్ ,జన్ను ఆనంద్ ,జన్ను అబ్రహం , జన్ను కిరణ్ పాస్టర్, జన్ను చిన్న యాకోబ్, జన్ను ప్రశాంత్ జన్ను గణపతి, జన్ను ప్రేమ్ రాజ్, జన్ను దాస్ , జన్ను ప్రసంగి ,కమిటీ సభ్యులు జన్ను కిరణ్ జన్ను లితీష్ , జన్ను సోహన్, జన్ను పవన్, జన్ను అరవింద్ సంజు, జన్ను కిషోర్, జన్ను పవన్, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైనవారందరికీ అందాలి...!

## అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. శుక్రవారం బచ్చన్న పేట మండల కేంద్రంలో పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల సమాచారం సేకరణ, ఆన్ లైన్ విధానం పర్యవేక్షించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికపై అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇతర ప్రజా సంక్షేమ పథకాల అమలులో అందరూ నిబద్ధతతో పని చేయాలని తెలిపారు. అధికారులు పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేసి గ్రామసభలో అర్హులను గుర్తించాలని, ఆయా గ్రామసభలలో స్థానిక ప్రజలు తప్పనిసరిగా పాల్గొనేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. రైతు భరోసాలో అనర్హుల పేర్లు జాబితాలో ఉండకూడదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ



కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను గుర్తించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించేలా చూడాలని తెలిపారు. అర్హులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ పథకాల అమలు బాధ్యత అధికారులకు అప్పగించడం జరిగిందని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే అర్హత గల లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బచ్చన్నపేట ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓం జెండా దగ్గర ఆర్టీసీ బస్సు ఆపాలి..

**డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేత కౌన్సిలర్..**

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి బహదూర్ పల్లికి చెందిన 15వ వార్డు కౌన్సిలర్ నర్సింగ్గం భరత్ కుమార్.శుక్రవారం ఓం జెండా దగ్గర ఆర్టీసీ బస్సు ఆపాలని మేడ్చల్ ఆర్టిసి డిపో మేనేజర్ కు కలిసి వినతి పత్రం అందజేశారు అనంతరం.భరత్ కుమార్ మాట్లాడుతూ బహదూర్ పల్లి లో గత 30 సంవత్సరాలుగా మేడ్చల్ డిపోకు చెందిన 227 టి ఎస్ ఆర్ టి సి బస్సులు గ్రామంలోని ఓం జెండా దగ్గర ఆపడం జరుగుతుండేది అయితే గ్రామానికి చెందిన ప్రజలు వృద్ధులు మహిళలు విద్యార్థులు రోజువారి కూలీలు కంపెనీలకు వెళ్లే. కార్మికులు. ఆర్టీసీ బస్సు కోసం త్రీవ ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని తెలిపారు.మేడ్చల్ డిపో మేనేజర్.సుధాకర్ సానుకూలంగా



స్పందించి తక్షణమే బస్సు డ్రైవర్ కి ఆదేశాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు..

# టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





## -టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శిగా కొణిదెన శ్రీనివాస్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శిగా కొణిదెన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఎం సతీష్ వ్యవహరించారు.ఈ ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షకులు టిఎన్జీవోస్ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా టి ఎన్ జీవో అడహక్ కమిటీ కన్వీనర్ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ పర్యవేక్షించారు. సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి తెలిపారు.ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ కార్యాలయం లో టిఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నియమించ బడిన పరిశీలకులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ మరియు కస్తూరి వెంకట్ ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గ నూతన కమిటీ నియామక పత్ర ఉత్తర్వులు ఖమ్మం జిల్లా నాయకత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు టిజేఏస్ చైర్మన్ మారం జగదీశ్వర్ కార్యదర్శులు ఎస్.ఎం. హుస్సేయిని ముజీబ్ లు నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని అభినందించారు.ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వం పనిచేసి సమస్యల పరిష్కారంలో జిల్లా నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ అసోసియేట్ అధ్యక్షులుగా కొమరగిరి దుర్గాప్రసాద్ కోశాధికారిగా వల్లపు వెంకన్న ఉపాధ్యక్షులుగా ఎర్రా రమేష్ బానోత్ శ్రీధర్ సింగ్ సగ్గుర్తి ప్రకాష్ రావు బదావత్ కరణ్ సింగ్ ఎస్ లలిత కుమారి సహాయ కార్యదర్శిలుగా తాళ్లూరి శ్రీకాంత్ భూసా చంద్రశేఖర్ యాకూబ్ పాషా ఏలూరి హరికృష్ణ శీలం రాధికా రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీగా ఎర్రమల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీగా టి రవీంద్రబాబు స్పోర్ట్స్ సెక్రటరీగా సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి అస్లాం ఎన్ విజయ డి నాగరాజు ఇ రవిచంద్ర రహీమ్ ఖాన్ వాసాల శ్రీను బి నాగలక్ష్మి ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలకు టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర రామయ్య గంగవరపు బాలకృష్ణ ఎస్ జైపాల్ విజయ్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చిలక నరసింహారెడ్డి కార్యదర్శి ఎండి ఫన్యుద్దిన్ (ముక్రమ్) పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు, ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ యాదవ్ ఆంజనేయులు వైరా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ అనంతరాములు కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు వజయ్ పెద్ద పుల్లయ్య సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ రవి కుమార్ పాల్గొని శుభకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సవాలతో నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యవర్గానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టిజెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షకార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి పిఆర్టియు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు నాగిరెడ్డి ఎస్ విజయ్ ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు జి.సూర్యప్రకాష్ రావు రెవిన్యూ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేష్ ఎంపీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామినేని భవాని ఉల్లంగి పద్మ తదితరులు అభినందనలు తెలిపారు.

# ఖమ్మం నగర బిఆర్ఎస్ కార్పోరేటర్లతో మాజీ మంత్రి పువ్వాడ సమావేశం

## -ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ గా కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా షేక్ మక్బూల్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిర్వహించిన కార్పోరేటర్ల సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ గా కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా షేక్ మక్బూల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్పోరేటర్లు.ఫ్లోర్ లీడర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ను అభినందించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్




కుమార్.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులుగా పాలకవర్గ సమావేశంలో ప్రజా సమస్యలకై పోరాడాలని పాలకవర్గ సమావేశంలో ప్రతిపక్ష పాత్ర పోషించి నగర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పార్టీ పటిష్టకు పాటుపడాలని అన్నారు.మీకు ఏ సమస్య వచ్చిన నేను అందుబాటులో ఉంటానని ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని అందరు ధైర్యంగా ఉండాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్యం వచ్చి ఏడాది గడిచిన ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుపరచని చేతకాని ప్రభుత్వం అని ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి అధికారం అనుభవిస్తూ ఎంజాయ్ చేస్తుందని అన్నారు.ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించక ఆరు నెలలు దాటింది.నగర సమస్యలు పట్టించుకునే నాధుడే లేడు.శానిటేషన్ వీది లైట్లు నగర శుభ్రత అనేది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పట్టించున్న వారు లేరని అన్నారు.మంత్రులు వచ్చి రివ్యూ మీటింగ్ లు పెట్టడమే కానీ అమలుపరిచే దాఖలాలు లేవు.వార్డులకు అభివృద్ధి నిధులు ఈ రోజు వరకు కేటాయించలేదు.ఇంటి ఇంటికి చెత్త సేకరించే ఆటోలు సైతం మూలనపడ్డాయి.కార్పోరేటర్లు అనే ప్రోటోకాల్ సైతం పాటించడం లేదని అన్నారు.ఈ సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు సీనియర్ నాయకులు ఆర్జేసి కృష్ణ సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పాస్టర్ దారావత్ సక్రం నాయక్ ఆదరణ సభ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

చివ్వేంల మండల కేంద్రంలోని పాండ్య నాయక్ తండా కీ. శే పాస్టర్ దారావత్ సక్రం నాయక్ తన స్వగృహం నందు శుక్రవారం ఆదరణ కూడిక నిర్వహించడం జరిగింది.భార్య ధరవత్ అనసూర్య, ధరవాత్ షాలేం, ధరవత్ సాత్విక్, బంధువులు పాల్గొనగ, ఈ సభకు ముఖ్య అతిధులుగా జి. బి. బి. యం సంస్థ వ్యవస్థాపకులు రెవ. డా. కె. శ్రీనివాస్ సుజాత నాయక్ లు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బిషప్ డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ గొప్ప దైవజనులను కోల్పోయినమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో చార్లెట్ హెూం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,చివ్వేంల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ.గుగులోతు బాలాజీ నాయక్, రీచ్ ఇండియా వ్యవస్థాపకులు ధరవత్ లాకు రేణుక నాయక్, పెన్ పహాడ్ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, బానోత్ సుధాకర్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

కొమురవెల్లి అక్షిత న్యూస్:

అయినా పూర్ గ్రామానికి చెందిన నిరు పేద కుటుంబానికి చెందిన రుద్రారపు యాదవ్వ అనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందిన సందర్భం గా ఆమె కుటుంబానికి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల ప్రకారం ఐనాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు చెరుకు రమణారెడ్డి 5000 రూపాయల ఆర్థిక సాయం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుక్కల సత్తయ్య, దండు శ్రీనివాస్, కొమ్ము రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు కర్రోల్ల రాజు, మల్లం స్వామి, ఉల్లంపల్లి స్వామి, నీల మధు, ముదిరాజ్ సంఘం నాయకులు మల్లం మహిపాల్, మల్లం వెంకటేశం,పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహించబడుతున్న ఫీల్డ్



వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం, పాలకుర్తి మండలంలోని పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు పాలకుర్తి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని, కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపేట గ్రామాన్ని సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందంలోని సిబ్బంది అందరు వచ్చారా? లేదా? అని ఆరా తీశారు. సర్వే కోసం నియమించిన బృంద అధికారులతో మాట్లాడుతూ... సర్వేలో తప్పులు లేకుండా భాద్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలన్నారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు. కుటుంబం సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను సర్వే బృందాలతో కలిసి



పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం అందుతుందని, ప్రజలకు ప్రభుత్వ



పథకాలు చేరేలా చూడటమే మీ కర్తవ్యం అని బృందాలకు సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిరుపేదలకు ఇల్లు అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. సర్వే బృందాల పనితీరును సమీక్షించి, జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వసంత, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, తహసీల్దార్ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# సోషల్ ఆడిట్ కు సిద్ధమవ్వాలి

## ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023 - 24 సంవత్సరానికి సోషల్ ఆడిట్ ప్రారంభించనున్నందున రికార్డులు సిద్ధం చేయాలని ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ కోరారు. శుక్రవారం స్థానిక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడ్ గవర్నెన్స్ రికార్డులు అప్డేట్ చేయాలని ప్రతి గ్రామంలో ప్రతిరోజు కనీసం 25 మందికి ఉపాధి హామీ పనులు కల్పించాలని, ప్రతి గ్రామపంచాయతీ నర్సరీలో విత్తనాలు నాటించాలని కోరారు. జాబ్ కార్డులకు ఇంకా ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు అనుసంధానం చేయని వాటికి చేయించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి ఎపిడి



బాలకృష్ణ, ఎపిఓ కళావతి, ఇసి పురుషోత్తం, దుర్గం శ్రీనివాస్, బాలు, రాజేశ్వరి, రేణుక, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# పహానిలో నమోదు చేసి పట్టాలివ్వాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలంలోని కల్లేపల్లి సర్వే నంబర్ 148లోని భూములను పహానిలో పెట్టి పట్టలివ్వాలని ఆ గ్రామ ఎస్సి, ఎస్టీ, బిసి రైతులు శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. తాతల నాటి నుండి వ్యవసాయ భూమి సేద్యం చేసుకుంటూ ఉన్నామని, అప్పటి ఎంఆర్ఓ పట్టాలు కూడా ఇచ్చారన్నారు. ఇటీవల మాకు తెలియకుండా పహాని నుండి తమ భూమి పట్టాలను తొలగించారని వారు పేర్కొన్నారు. టీఎం 33 కింద దరఖాస్తు చేసుకున్నామన్నారు. ఇప్పటికైనా మా భూమి పట్టాలను ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు ఏం.జానకిరాములు, ఎం.నాగయ్య, సైదులు, ఎం.దాయమ్మ, ఎ.కోటయ్య, పి.పిచ్చమ్మ, పి.నాగమ్మ, పి.రమణ, కాంగ్రెస్ నాయకుల సురేష్ లు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లికార్జున స్వామి పట్నం వారం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మొదటి ఆదివారం పట్నం వారం సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ సతీష్, చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, మరియు టెంపుల్ అధికారులతో కలిసి స్పెషల్ దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం తదితర ప్రాంతాలను ఏర్పాటు చేసిన బ్యారికెట్లను టెంపుల్ ఆవరణలో ఏర్పాట్లను పరిశీలించారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని టెంపుల్ అధికారులకు సూచించారు. బారికేట్స్ ను పటిష్టంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. మొదటివారం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం పటిష్టమైన బంధుబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే భక్తులు కూడా పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఈవో



రామాంజనేయులు, ఏఈఓ శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, ఏ ఈ సతీష్, టెంపుల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా కిన్నెర కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం








**-నాలుగు తరాలు ఒకే చోట కలిసిన వేళ**

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 2000 మంది హాజరు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం లో కిన్నెర కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం 2000 మందితో విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా కిన్నెర కుటుంబాలు నాలుగు తరాల వారు సుమారుగా 2000 మంది ఖమ్మంలోని సూర్యదేవర ఫంక్షన్ హాల్ లో కిన్నెర కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కిన్నెర కుటుంబాలలోని ఉద్యోగం చేస్తూ స్థిరపడిన ఉద్యోగులను డాక్టర్లు గా ఉన్న వారిని ఈ విద్యలో రాణిస్తున్న విద్యార్థులను ముందు తరాల వృద్ధులను ముందుగా ఘనంగా ఆత్మీయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కొణిజర్ల కిన్నెర కుటుంబాల ఆధ్వర్యంలో కోలాట నృత్యాలతో అలరించారు. కిన్నెర కుటుంబాలలో ఉన్న గాయని గాయకులు వారి వారి గాత్రంతో అందరిని మైమరిపించారు. కొంతమంది కిన్నెర కుటుంబ సభ్యులు ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని మరియు ఇతరులకు ఆదర్శమని వక్తలు కొనియాడారు. నాలుగు తరాల ఒకే ఇంటి పేరుతో ఉన్న కిన్నెర ఆత్మీయ సమ్మేళనం పేరుతో అందరూ కూడా ఏకాభిప్రాయంతో మంచి కార్యక్రమం నిర్వహించడం సంతోషికరమని అన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ వెంకటేశ్వరరావు కర్ర సాముతో ప్రత్యేకంగా అలరించారు. కిన్నెర ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన కిన్నెర కుటుంబ సభ్యులను ప్రతి ఒక్కరూ అభినందించారు. కళాకారులు పమ్మి రవి బృందం బొమ్మెర ముత్యం పాగి వెంకన్న గోవింద గురవయ్య పి వీరబాబు కళాకారులు ముఖ్య అతిథులుగా బొమ్మెర రామ్మూర్తి కొత్తపల్లి గురు ప్రసాద్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో కిన్నెర ఆత్మీయ సమ్మేళనం కమిటీ సభ్యులు కిన్నెర ప్రసాద్ వెంకటేశ్వరరావు(ఏఎస్ఐ) కుటుంబరావు నాగేశ్వరరావు రాము ఆర్టీసీ ఆనందరావు రమేష్ శ్రీనివాసరావు వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వరరావు ఏనుకూరు రాములు రాంబాబు పాపారావు ప్రసాదు నాగేశ్వరరావు మహిళా ప్రతినిధులు కరుణ విజయ ఝాన్సీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమ్9 న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రైమ్9 న్యూస్ క్యాలెండర్ ను అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రైమ్9 న్యూస్ చక్కటి కథనాలు అందిస్తుందని, ప్రజల మన్ననలను పొందిందని అన్నారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ రమేష్, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐతగాని రాంబాబు గౌడ్ , టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు పాల్వాయి జానయ్య , ప్రైమ్9న్యూస్ సూర్యాపేట రిపోర్టర్ వేల్పుల ప్రవీణ్ కుమార్ కుమార్, రెడ్డి బిక్షం రూథర్ పుట్టా రాంబాబు గౌడ్ , ప్రభు, ,నందిపాటి సైదులు, అజయ్ గౌడ్ , శంకర్ పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి...!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు నేటి నుంచి ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ లు, జడ్పీ సీఈఓ, ఆర్డీఓలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతోన్న సర్వే సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ నర్మేట మండలంలోని వెల్దండ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియలో భాగంగా సూపర్ చెక్ లను సరైన విధంగా సరిదిద్దాలని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే కొత్త ఆహార భద్రత కార్డుల కోసం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలో, అలాగే అదే మండలంలోని విశ్వనాథపురం, రఘునాథపల్లి మండల పరిధిలో, అదే మండలంలోని పుచ్చపల్లి, కోమల్ల గ్రామ పంచాయతీల్లో జరుగుతోన్న నాలుగు సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియను పరిశీలించి, కీలక సూచనలు చేశారు. ఇంటింటికీ వెళ్లి పూర్తి వివరాలను సేకరించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. జెడ్పీ సీఈఓ మాధురీ షా, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న జాఫర్గడ్ మండల పరిధిలో, ఉప్పుగల్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త ఆహార భద్రత కార్డుల సర్వే తీరును పర్యవేక్షించి, సర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. అలాగే డీసీఎస్ఓ సరస్వతి బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామ పరిధిలో, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, ఇతర జిల్లా, నియోజకవర్గాల, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, ఎంపీఓలు, ఎంఏఓలు వారి వారి పరిధిలో... క్షేత్రస్థాయిలో సందర్శించి, సర్వే తీరును పరిశీలించారు.



# దిప్లా దంపతులను సన్మానించిన పలు సంఘాల నాయకులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఇటీవల రఘునాథపలెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా నియమించబడ్డ వాంకుడోత్ దిప్లా నాయక్ తో పాటు ఆయన సతీమణి మంచు కొండా మాజీ సర్పంచ్ విజయ ను ఆయన స్వగృహంలో కలిసిన పలు సంఘాల నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పదవికి మండలంనుండి మొత్తం 30 మంది పోటీ పడగా పార్టీ జిల్లా అధ్యక్షుడు పి దుర్గాప్రసాద్ రఘునాథపాలెం మండల అడహాక్ కమిటీని ఏర్పాటు చేశారు. కాగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ టిజేఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు జంగి పల్లి రవి బహుజన జేఏసి ఖమ్మం రూరల్ ఇన్చార్జి వెంకటనారాయణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ప్రకాష్ గౌడ్ ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు వీరన్నలు రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా నియమితులైన వాంకుడోతు దిప్లానాయక్ మాజీ సర్పంచ్ విజయ దంపతులను ఘనంగా సన్మానించారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన కొమ్మూరి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. అందులో భాగంగానే బండ నాగారం గ్రామంలో నూతన దుర్గమ్మ గుడి దారిలో ఐదు లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు నూతన రేషన్ కార్డులు... ఇందిరమ్మ ఇండ్లు... రైతు భరోసా కార్యక్రమాలు... ఈనెల 26 నుంచి అమలు చేస్తామని అన్నారు, జనగామ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరిరాములు మాట్లాడుతూ... బండ నాగారం గ్రామంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని... గ్రామంలో ఇండ్లు... రేషన్ కార్డులు... పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కొప్పురపు విప్లవ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, మాజీ కొడవటూరు దేవస్థానం డైరెక్టర్ చల్లా సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగిలి స్వామి, పూజారి జంగిలి ఆంజనేయులు, చల్లా రమేష్ రెడ్డి, ఇజ్జగిరి పరశురాములు, ఇజ్జగిరి నరేష్, ఆరేళ్ల భాస్కర్, గౌరారం కనకయ్య, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మల్లన్న ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లన్న టీం సభ్యులు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

నల్గొండ ఖమ్మం వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి రామన్నపేట మండలానికి చెందిన మల్లన్న టీం సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శుక్రవారం హైదరాబాద్ లోని క్యూ న్యూస్ ఆఫీస్ కి వెళ్లి మల్లన్న టీం సభ్యులు పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించి మల్లన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తీన్మార్ మల్లన్న మల్లన్న టీం రామన్నపేట మండల అధ్యక్షులు కళ్లెం ఉపేందర్,జిల్లా నాయకులు సునీత, మండల కమిటీ సభ్యులు కాకి శ్రీకాంత్,శివ పాల్గొన్నారు

# 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

## కలెక్టర్ విజయేందిర బోయి

## నవాబ్ పేట మండలంలో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు,జారీకి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం పరిశీలించారు. నవాబ్ పేట మండలం పోమాల్ గ్రామంలో సర్వే బృంధం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు.రైతు భరోసా కు ఏ విధంగా వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తిస్తున్నారు తెలుసుకున్నారు. డి.టి.సి.పి., ముడా లే అవుట్ లు,మైనింగ్ భూములు,సర్వే నెంబర్ వారీగా రైతుల జాబితా వివరాలతో పరిశీలించి వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి అర్హుల జాబితా రూపొందిస్తున్నట్లు అధికారులు వివరించారు. రేషన్ కార్డుల జారీకి సమగ్ర కుంటుంబ సర్వే సందర్భంగా రేషన్ కార్డులు లేని వారి జాబితా ను ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హుల జాబితా రూపొందించుటకు పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు.అర్హుల జాబితా రూపొందించి ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలలో ప్రదర్శించి చదివి ఆమోదించాలని,ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిష్కరించాలని అన్నారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో... ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:**

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని మాడుగుల పల్లి మండల పరిధిలోని పాములపాడు, పోరెడ్డి గూడెం, చిరుమార్తి, అగమోత్కూర్, గుర్రప్ప గూడెం, భీమనపల్లి, కాల్వల పాలెం, బొమ్మకల్,సీత్య తండా, తోపుచర్ల,ఇస్కబాయి గూడెం, గండ్రవానిగూడెం, కుక్కడం గ్రామాలలో పర్యటించి గ్రామాల్లో ప్రజలను నాయకులను కలసి గ్రామ సమస్యలు తెలుసుకున్నారు అనంతరం గ్రామాలలోని సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మీ లబ్ధి దారులకు చెక్కులు పంపిణీచేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అభివృద్ది పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలతో పాటు జనవరి 26 నుంచి అమలు చేస్తున్న రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్లు పథకాలను ప్రతిఒక్కరికీ అందించే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా పాలనలో ప్రభుత్వం పథకాలను సంక్షేమ ఫలాలను నిరుపేదలకు అసలైన లబ్దిదారులకు అందించాలి అనే లక్ష్యంతో గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా ఉండాలి అనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నామని తెలిపారు



అలాగే బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈశ్వర బంధం కార్యక్రమం కూడా రానున్న మహా శివరాత్రి నుంచి ప్రారంభం అవుతుంది అని తెలిపారు. నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు ప్రతి నీ ఒక్కరిని ఆదుకోవడానికి బిఎల్ఆర్ బ్రదర్స్ ఎప్పటికీ ముందు ఉంటారని మండల ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, తాసిల్దార్ సురేష్,ఎంపీడీవో తిరుమల స్వామి, విద్యుత్ అధికారి మణిదీప్ ,ఏపీఎం చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ బట్టు మాధవరెడ్డి, మాజీ సర్పంచులు మునగాల రామ్ చంద్రారెడ్డి, మంగ యాదయ్య,నాంపల్లి శ్రీశైలం, గడ్డం పురుషోత్తం రెడ్డి, చింతకాయల సతీష్, తోట సత్తిరెడ్డి, అండెం యాదయ్య, పుల్లెంల నరసింహ, కట్ట సిద్ధార్థ రెడ్డి, మంత్రాల వెంకటరెడ్డి, కట్ట వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ కళింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.